గురువారం, 19 డిసెంబర్ 2024 సంపుటి: 17 సంచిక: 221 RNI No : TELTEL/2008/24799

# ప్రజాజ్యోతి

ఆదిలాబాద్, హైదరాబాద్
ప్రతి అక్షరం ప్రజల కోసం
వెల: రూ.5
పేజీలు: 12






# సంపాదకీయం

## జమిలితో పాటు..మరిన్ని సంస్కరణలు ఆవశ్యం !

రాజకీయ సంస్కరణల విషయంలో అన్ని పార్టీలదీ ఒకటే దారి. తమకు అనుకూలంగా చట్టాలను మార్చు కుంటున్నారు. అన్నీ ఒకే తాను ముక్కలు గనక వాటి గురించి అంతా తలూపుతున్నారు. ఇప్పుడు జమిలి ఎన్నికల విషయంలో రాజీపడ్డట్లు కనిపించినా అందరికీ అవసరమే. కాకపోతే తరచూ ఎన్నికలను రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎన్నికల్లో లబ్ది పొందేందుకు, అధికారం పొందేందుకు మాత్రమే వాటి తాపత్రయం తప్ప..ప్రజలపై ప్రేమతో కాదు. ఇకపోతే జమిలితో పాటు అనేక సంస్కరణలు తేవాల్సి ఉంది. ప్రధానంగా రాజ్యాంగం,దేశంపై అవగాహన లేని క్రిమినల్ చరిత్ర ఉన్నవారు కూడా రాజకీయ నాయకులుగా ఎదుగుతున్నారు. వీరిని ఎన్నికలకు దూరం పెట్టగలగాలి. చదువు సంధ్యలు లేకుండా ఏకంగా పార్లమెంటులో అడుగుపెడుతున్నారు. అలాగే ఒకటికి మించి రెండుమూడు చోట్ల పోటీ చేసే పద్దతికి స్వస్తి చెప్పాలి. ఎందుకంటే కనీసం మూడుచోట్ల లేదా రెండుచోట్ల పోటీ చేస్తున్నారు. దీంతో గెలిచాక ఒకటి వదులుకున్నా, దాని ఖర్చు ప్రజలపై పడుతోంది. ఇలా పోటీ చేసి, రాజీనామా చేస్తే ఆ ఖర్చును వ్యక్తి లేదా, పార్టీ భరించేలా నిబంధన పెట్టాలి. లేదా అలాంటి వెసలుబాటు లేకుండా చేయాలి. మరో విషయం ఏమంటే ఎమ్మెల్యేలు,ఎంపిల జీతభత్యాలు, పెన్షన్లను రద్దు చేయాలి. వారికి ఇచ్చే భత్యాలు కూడా లెక్కకు మించి ఉంటున్నాయి. ఈ జమిలి ఎన్నికల సంస్కరణలోనే వీటిని చేర్చాలి. అప్పుడే రాజకీయ సంస్కరణకు అర్థం ఉంటుది. జమిలి ఎన్నికల ద్వారా తరచూ ఎన్నికలు జరిగే అవకాశం ఉండదు. కనక దేశాభివృద్ధికి దోహద పడుతుందని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అభిప్రాయపడ్డారు. ఇది ముమ్మాటికీ నిజం. తరచూ ఎన్నికల వల్ల ఖజానా గుల్ల కావడంతో పాటు, ప్రజలను సమస్యల నుంచి తప్పిస్తున్నారు. ఒకేసారి ఎన్నికల ప్రతిపాదన కార్యరూపం దాల్చిన తర్వాత ఎన్నికల పక్రియ సరళతరం కానుంది. ఓ రకంగా చెప్పాలంటే  అది అభివృద్ధికి మరింత ఊతమిస్తుంది. తద్వారా దేశాభివృద్ధికి దోహదపడుతుంది. ఏటా ఓట్ల కోసం వచ్చే నేతలతో ఓటర్లు విసిగిపోయారు. ప్రత్యర్థి పార్టీలపై విమర్శలు తప్ప..తమ హయాంలో జరిగిన అవినీతి గురించి మాట్లాడడం లేదు. అందుకే ప్రజలు తరచూ అటువంటి పరిస్థితి కోరుకోవడం లేదు. జమిలి బిల్లు పార్లమెంటుకు వచ్చిన తరుణంలో ఇంకా అనేక ప్రతిపాదనలను జోడించి రాజ్యాంగ సవరణకు పూనుకో వాలి. సమిలి కార్యరూపం దాలిస్తే..ఏదో ఒక ఎన్నిక కోసం ఓటర్లు ఏటా పోలింగ్ బూత్‌లకు వెళ్లాల్సిన పని ఉండదు. ఇది ఆర్థికాభివృద్ధికి దోహదం చేస్తుంది. ప్రస్తుతమున్న జీడీపీకి అదనంగా మరో 1.5శాతం పెరుగుతుంది. ఒకవేళ ఇదే జరిగితే జీడీపీ 10శాతం పెరగడానికి ఎక్కువ సమయం పట్టదు. దాంతో ప్రపంచంలోనే మూడు, నాలుగో ఆర్థిక శక్తిగా మన దేశం నిలుస్తుంది.  ఓట్లు అడగాల్సి వస్తే.. అభివృద్ధికి సంబంధించిన హామీలు ఎందుకు అమలు చేయడంలేదు అన్న ప్రశ్నకు ప్రజలకు సమాధానం ఇవ్వాలి. అయితే జమిలి ఒక్కటే పరిష్కారం కాదు. తరచూ ఎన్నికల నిరోధంతో పాటు, రాజకీయ పార్టీల పెత్తనానికి కళ్లెం వేయగలిగేలా చూడాలి. ప్రజాధనం వృధాను అరికట్టగలగాలి. ఈ క్రమంలో  దేశంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చకు తెరపడింది. ఎట్టకేలకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా ఒకే దేశం – ఒకే ఎన్నికకు సంబంధించిన బిల్లులను లోక్ సభలో ప్రవేశపెట్టారు. అంతకుముందు ఈ రెండు బిల్లులకు డిసెంబర్ 12న కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆ తర్వాత ఈ బిల్లును డిసెంబర్ 17న కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అయితే ఈ బిల్లు అమలయ్యాక ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే ఆ పరిస్థితి ఏంటన్నది ఇప్పుడు చాలా మందిలో మెదులుతోన్న ప్రశ్న.రాష్ట్రంలో ప్రభుత్వం పడిపోయిన తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఎలా పని చేస్తుందనేది ఆ ప్రశ్నలలో ఒకటి. ఈ బిల్లు అమలు తర్వాత ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం పడిపోతే, ఏం చేయాలి అన్న విషయాన్ని చర్చించాలి. అయితే వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లులో అనేక రకాల నిబంధనలు రూపొందించారు. అవిశ్వాస తీర్మానం వల్లనో, లేదా మరేదైనా కారణంతోనో ప్రభుత్వం పడిపోతే.. అలాంటి పరిస్థితుల్లో ఏం చేస్తారనే నిబంధన కూడా ఇందులో ప్రస్తావించారు. ఈ నిబంధన ప్రకారం, ఆ సమయంలో ఆ రాష్ట్రంలో మళ్లీ మధ్యంతర ఎన్నికలు నిర్వహించాలి. అయితే ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. కొత్త అసెంబ్లీ పదవీకాలం వచ్చే లోక్‌సభ ఎన్నికల వరకు మాత్రమే ఉంటుంది. అంతే కాకుండా ఎన్నికల నిర్వహణకు ముందు అవసరమైన అన్ని అవసరాలను పూర్తి చేయాలని కూడా ఎన్నికల కమిషన్‌ను బిల్లులో ఆదేశించింది. ఈవీఎంలు, వీవీప్యాట్‌ల కోసం ఎన్నికల సంఘం కూడా ముందస్తుగా ఏర్పాట్లు చేయాల్సి ఉంటుందని బిల్లులో వివరంగా తెలిపింది. బిల్లులో తెలిపిన నిబంధన ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీని మధ్యలోనే రద్దు చేయాల్సి వస్తే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. బిల్లులో ఆర్టికల్ 82 (ఎ), 172, 327లను చేర్చాలనే ప్రతిపాదన కూడా ఉంది. లోక్‌సభ, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన 82 (ఎ)లో ఉంది. ఇది కాకుండా, 83లో పార్లమెంటు సభల పదవీకాలానికి సంబంధించిన నిబంధన కూడా ఉంది. అంతే కాకుండా సార్వత్రిక ఎన్నికల తర్వాత రాష్ట్రపతి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారనే విషయాన్ని కూడా చట్టంలో పేర్కొన్నారు. అయితే 2029 లోక్‌సభ ఎన్నికలు మునుపటిలా నిర్వహించనున్నారు. ఆ తర్వాత వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు అమలులోకి వస్తుందని తెలుస్తోంది. ఈ బిల్లుకు అనుకూలంగా 269 ఓట్లు, వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో బిల్లుపై చర్చలో జేపీసీకి అభ్యంతరం లేదని హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేయడంతో దీనిసి జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ప్రతిపాదించారు. సమిలితో పాటు పైన ప్రస్తావించిన అనేక అంశాలను చట్టంలో పొందుపరిస్తేనే బిజెపి చిత్తశుద్ది చాటుకోగలదు. అందుకు అన్ని రాజకీయ పార్టీలు ఇందుకోసం పట్టబట్టాల్సి ఉంది.

# జేపీసీ సభ్యుల పేర్లు ఖరారు చేసిన పార్టీలు

మొదటిపేజీ తరువాయి..

తృణమూల్ కాంగ్రెస్ కూడా జేపీసీకి ఇద్దరి పేర్లను ప్రతిపాదించినట్లు సమాచారం. లోక్‌సభ సభ్యుడు కల్యాణ్ బెనర్జీ, రాజ్యసభ సభ్యుడు సాకేత్ గోఖలే పేర్లను జేపీసీకి పంపనున్నట్లు టీఎంసీ వర్గాలు తెలిపాయి. శివసేనకు చెంది శ్రీకాంత్ శిందే, జేడీయూ నుంచి సంజయ్ ఝా, డీఎంకే తరపున టీఎం సెల్వగణపతి, పీ విల్సన్ ఉన్నారు. బిల్లుపై అధ్యయనం చేయడానికి కమిటీలో 31మంది ఎంపీలు ఉంటారని, అందులో లోక్‌సభ నుంచి 21 మంది, రాజ్యసభ నుంచి 10మంది ఉండనున్నట్లు సమాచారం. విపక్షాల తీవ్ర వ్యతిరేకత మధ్య లోక్‌సభ, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించే రెండు బిల్లులను కేంద్రం మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. వాటిని జేపీసీకి పంపాలంటే ముందు లోక్‌సభ తీర్మానం చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత జేపీసీని స్పీకర్ ఏర్పాటు చేస్తారు. మంగళవారం జమిలి బిల్లును లోక్‌సభ పరిగణనలోకి తీసుకోవడంపై విపక్ష సభ్యులు ఓటింగ్ కోరారు. ఇందుకు అంగీకరించిన స్పీకర్ హైబ్రిడ్ విధానంలో ఓటింగ్ నిర్వహించారు. 360 మంది ఎలక్ట్రానిక్ ఓటింగ్‌లో, మరికొందరు బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేశారు. ఎలక్ట్రానిక్ పద్ధతిలో అనుకూలంగా 269 మంది, వ్యతిరేకంగా 198 మంది ఓటు వేశారు. దీనితో జమిలి ఎన్నికల బిల్లులు ప్రవేశపెట్టేందుకు లోక్‌సభ ఆమోదం లభించినట్లు అయ్యింది. ఈ బిల్లుపై ఎన్‌డీఏ మిత్ర పక్షాలు పూర్తి మద్దతును ప్రకటించాయి. కానీ కాంగ్రెస్ సహా విపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. పూర్తి స్థాయిలో చర్చ జరిగేందుకు వీలుగా ఈ బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపించారు. కాగా  బిల్లు ప్రకారం, దేశంలో జమిలి ఎన్నికలు 2034 నుంచి జరిగే అవకాశముంది. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు చట్టరూపం సంతరించుకున్నాక జరిగే సాధారణ ఎన్నికల అనంతరం ఏర్పడే లోక్‌సభ తొలి సిటింగ్ డేకు రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీ చేస్తారు. అపాయింటెడ్ డేగా పిలిచే ఆ రోజు తర్వాత ఏర్పడిన అన్ని అసెంబ్లీలు కూడా లోక్‌సభ కాలపరిమితితోపాటే ముగుస్తాయి. ఆ తర్వాత నుంచి లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలన్నీ ఏకకాలంలో జరుగుతాయి. లోక్‌సభగానీ, అసెంబ్లీగానీ పూర్తికాలం ముగియక ముందే రద్దయితే వాటికి 5 ఏళ్ల కాలంలో మిగిలిన సమయానికే ఎన్నికలు జరుగుతాయని బిల్లు పేర్కొంది. అందువల్ల జమిలి విధానం 2029 సార్వత్రిక ఎన్నికల తర్వాతే ఆచరణలోకి వస్తుంది. ఉదాహరణకు 2029 మేలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన అనంతరం ఏర్పడే 19వ లోక్‌సభ మొదటి సిటింగ్ తేదీని రాష్ట్రపతి జూన్ 1గా నిర్ధరిస్తే ఆ తర్వాత ఏర్పడే అసెంబ్లీలన్నీ ఆ లోక్‌సభతోపాటే ముగుస్తాయి. దీనివల్ల ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీ ఎన్నికలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు. 2004 నుంచి కూడా వాటి ఎన్నికలు లోక్‌సభ ఎన్నికలతోపాటే జరుగుతున్నందున 2029, 2034లోనూ అదే విధానం కొనసాగుతుంది. తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లకు తదుపరి అసెంబ్లీ ఎన్నిక 2028 నవంబరు– డిసెంబరులో జరిగి 2033 నవంబరు వరకూ మనుగడలో ఉంటాయి.

# విన్నపాలపై ప్రభుత్వానికి పూర్తిస్థాయి నివేదిక అందిస్తాం

### ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్

### షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం కరీంనగర్లో బహిరంగ విచారణ

### షెడ్యూల్డ్ కుల సంఘాల నుంచి 128 దరఖాస్తుల స్వీకరణ

కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)

ఎస్సీ కులాల ఉప వర్గీకరణ కోసం నిర్వహించిన బహిరంగ విచారణలో



తమ దృష్టికి వచ్చిన అభ్యర్థనలు, విన్నపాలపై పూర్తిస్థాయి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందజేస్తామని ఎస్సీ ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో వివిధ ఎస్సీ కులాల నుంచి వినతి పత్రాలు స్వీకరిస్తున్నామని తెలిపారు.కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల విచారణ కమిషన్ ఆధ్వర్యంలో బుధవారం షెడ్యూల్డ్ కులాల్లో ఉప వర్గీకరణ పై వివరణాత్మక ఆధ్యయనం కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో బహిరంగ విచారణ నిర్వహించారు. వర్గీకరణపై ఉమ్మడి జిల్లా పరిధిలోని వివిధ ఎస్సీ కుల సంఘాలు ఇచ్చిన దరఖాస్తులను ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ స్వీకరించారు.ఈ సందర్భంగా ఏక సభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ వివిధ ఎస్సీ కుల సంఘాల నుంచి 128 వినతులు, అభ్యర్థనలు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన న్యాయపరమైన అంశాలు,  ఉద్యోగ, సామాజిక పరిస్థితులు, చరిత్రాత్మక వ్యవహారాలను అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం కమిషన్ ను ఏర్పాటు చేసిందన్నారు.  రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల కుల సంఘాల అభ్యర్థనలు, వినతులు సేకరించి ప్రభుత్వానికి పూర్తి స్థాయి నివేదిక అందిస్తామని పేర్కొన్నారు. బహిరంగ విచారణ జరగకంటే ముందు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఏకసభ్యకమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూల మొక్కను అందజేశారు. పలు అంశాలను చర్చించారు. అనంతరం సోషల్ వెల్ఫేర్ శాఖ ఆధ్వర్యంలో  డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ ను ఘనంగా సన్మానించారు.కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలోని కరీంనగర్, సిరిసిల్ల, జగిత్యాల పెద్దపల్లి జిల్లాల నుంచి ఎస్సీ కుల సంఘాల నాయకులు ప్రతినిధులు పెద్ద సంఖ్యలు తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగులేశ్వరరావు, ఆర్డీఓ కే మహేశ్వర్, జగిత్యాల డిఎస్సి డివో రాజకుమార్, సిరిసిల్ల డీఎస్సీడీవో విజయలక్ష్మి, ఎస్ డబ్ల్యూ ఓ లు తిరుపతి, విజయపాల్ రెడ్డి, పలువురు అధికారులు, వివిధ ఎస్సీ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### మల్కాపూర్ లో ఎస్సీ కాలనీ సందర్శన

కొత్తపల్లి మండలం మల్కాపూర్ గ్రామంలోని ఎస్సీ కాలనీని ఏకసభ్య కమిషన్ డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్సీలతో ప్రత్యేకంగా మాట్లాడారు. వసతుల కల్పన, మౌలిక సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉన్నాయా అని తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని ఆయన కాలనీ వాసులకు సూచించారు.

## దమ్ముంటే చర్చ పెట్టండి..

# నేను రెడీ

మొదటిపేజీ తరువాయి..

ఒక ఒప్పందం చేసుకున్నది. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకున్నది. ఈ రేస్ వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల రూపాయల లబ్ది చేకూరింది అని నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసింది. 2024లో మరో దఫా రేస్ జరగవలసి ఉండగా మీ ప్రభుత్వం వచ్చిన వెంటనే దాన్ని ఏకపక్షంగా రద్దు చేయడం జరిగింది. అప్పటి నుండి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం మీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నది అని కేటీఆర్ మండిపడ్డారు.  ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో అసెంబ్లీలో చర్చకు అనుమతి ఇవ్వాలని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు స్పీకర్ లేఖ రాశారు. గత కొద్ది రోజులుగా ఫార్ములా–ఈ రేస్ వ్యవహారంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దినెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావుపై అనేక నిరాధార ఆరోపణలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంపై ఈ వారం జరిగిన కేబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ జరిగినట్లుగా వార్తలు వచ్చాయని.. గవర్నర్ ఆమోదం వచ్చిందంటూ సీఎం కార్యాలయం నుంచి రకరకాల లీకులు మీడియాకు ఇస్తున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ అంశంపై నాలుగు గోడల మధ్య చర్చ కన్నా శాసనసభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలేంటో అందరికీ తెలుస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా– ఈ రేస్ నిర్వాహకులతో ఒక ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు. 2023లో విజయవంతంగా రేస్ జరిగి అన్ని వర్గాల మన్ననలు అందుకుందని.. ఈ రేస్తో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు సుమారు రూ.700 కోట్ల లబ్ధి చేకూరినట్లుగా నీల్సన్ సంస్థ నివేదిక స్పష్టం చేసిందని పేర్కొన్నారు. 2024లో మరో దఫా రేస్ జరగాల్సి ఉండగా.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏకపక్షంగా రద్దు చేసిందని ఆరోపించారు. అప్పటి నుంచి రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా ఈ రేస్ గురించి అనేక అవాస్తవాలను మీడియా ద్వారా ప్రచారం చేసి, ఇందులో ఏదో జరిగింది అనే అపోహలు సృష్టించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు. నిజానికి ఫార్ములా–ఈ రేస్ ఒప్పందం అంతా పారదర్శకంగా జరిగిందని.. రేస్ నిర్వాహకులకు చెల్లింపులు కూడా పారదర్శకంగానే జరిగాయని కేటీఆర్ వివరించారని తెలిపారు. అయినా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం దుష్ప్రచారం మానడం లేదన్నారు. రాష్ట్ర ప్రజలకు నిజాలేమిటో తెలుసుకునే హక్కు ఉందని.. శాసనసభలో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అన్ని విషయాలు సవివరంగా రాష్ట్ర ప్రజలకు శాసన సభ వేదికగా చెబుదామని.. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాలు జరుగున్నందున అనుకూలమైన రోజే చర్చ పెట్టాలని కోరుతున్నామన్నారు. ఈ అంశంపై శాసనసభలో సవివరమైన చర్చ జరిగితే నిజానిజాలేమిటో నిగ్గుతేలుతాయన్నారు.



# ధరణి స్థానంలో భూభారతి

మొదటిపేజీ తరువాయి..

విషయమని అన్నారు. 1971లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చట్టం 49 ఏళ్లపాటు ఉపయోగపడిందని, ముఖ్యంగా రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏడేళ్ల పాటు కూడా ప్రజోపయోగంగా ఉపయుక్తమయ్యిందని తెలిపారు. తర్వాత అర్ధరాత్రి నాలుగు గోడల నడుమ రూపొందిన ధరణి చట్టం వలన సమస్యలు పరిష్కారం కాకపోగా లక్షలాది సమస్యలను తెచ్చిపెట్టిందని చెప్పారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలిక ఊడిందన్నట్లు ధరణి పోర్టల్‌తో లెక్కలేనన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని వివరించారు. లోకసభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ, నాటి ప్రతిపక్షనేత , నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , నేటి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తమ పాదయాత్రల సందర్భంగా ధరణిని సముద్రంలో కలుపుతామని ఇచ్చిన హామీని ప్రజలు విశ్వసించారని మంత్రి పొంగులేటి తెలిపారు. ఆమేరకు ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకున్నారని, ఒక్క గుంట భూమి ఉన్న వారు కూడా తమను నమ్మారని, వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకుగాను ఆర్వోఆర్ 2020ను పూర్తిగా ప్రక్షాళన చేసి భూభారతిని రూపొందించామని చెప్పారు. తాము ఆగస్టు 2న ముసాయిదాను ప్రవేశపెట్టడమేగాక ప్రత్యేకంగా 40 రోజుల పాటు వెబ్ సైట్‌లో పెట్టి ప్రజాప్రతినిధులు,కవులు , మేధావులు, విశ్రాంత అధికారుల సలహాలు సూచనలు స్వీకరించి కొత్త చట్టానికి రూపకల్పన చేశామని తెలిపారు. మాజీ మంత్రి హరీష్ రావు 7 పేజీలు, వినోద్‌రావు 5 పేజీల సలహాలు . సూచనలు చేశారని వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నామని మంత్రి పొంగులేటి తెలిపారు.  33 జిల్లాలలో ఒక్కోరోజు ప్రత్యేక చర్చావేదికలు నిర్వహించి అందరి అభిప్రాయాలు తీసుకున్నామని చెప్పారు. ధరణ కారణంగా ఎంతోమంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని,  కేసముద్రం మండలం నారాయణపురంలో కె. రవి అనే ఎంపీటీసీ సభ్యులు భూ సమస్‌లలను బిఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలందరి దృష్టికి తీసుకువెళ్లారని , ఏళ్ల తరబడి పరిష్కారం కాలేదని చెప్పారు. అంతేగాక సర్వేనెంబర్లు 149,150, 154,156, 168 తదతరాల్లోని 1398 ఎకరాల భూమి తరతరాలుగా అక్కడి గిరిజనుల సాగుబడిలో ఉన్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. ధరణి –2020 ఆర్వోఆర్ చట్టం వచ్చాక వారి హక్కులకు భంగం వాటిల్లేలా సదరు భూములు అటవీ భూములని తేల్చిచెప్పారని  దీంతో గిరిజనులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని మంత్రి వివరించారు. భూభారతి బిల్లుకు సంబంధించి 22–23 సార్లు అభిప్రాయాలు తీసుకున్నామని, అందువల్లే బిల్లు ప్రవేశపెట్టడంలో .జాప్యం జరిగిందని మంత్రి పొంగులేటి చెప్పారు. ప్రజలకు పూర్తిస్థాయిలో ఉపయోగ పడేలా బిల్లు తయారుచేసేందుకు కృషి చేశామని, సాదాసీదా బిల్లును ప్రజలపై రుద్దే ఆలోచన తమ ప్రభుత్వానికి లేదని మంత్రి స్పష్టం చేశారు. భూమి చుట్టూ మనిషి జీవితం ముడిపడి ఉంటుంది. తరతరాలుగా మనిషి జీవితానికి, భూమికి విడదీయరాని అనుబంధం ఉంది.  భూమి పేదరికాన్ని దూరం చేస్తుంది. ఆత్మగౌరవంతో బతికే అవకాశాన్ని ఇస్తుంది. కష్టానికి తగిన ప్రతిఫలాన్ని ఇస్తుంది. గ్రామాల్లో భూమే ప్రధాన జీవనాధారం. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను కంటికి రెప్పలా చూసుకునే బాధ్యత ప్రభుత్వాలది. కానీ గత ప్రభుత్వం దీన్ని విస్మరించింది. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1971లో తీసుకొచ్చిన ఆర్వోఆర్ చట్టం 49 ఏండ్లు విజయవంతంగా అమలైంది. ప్రజల అవసరాలే లక్ష్యంగా అసైన్డ్ లాండ్స్ మొదలు అనేక విధాన నిర్ణయాలను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు.

కాంగ్రెస్ అంటేనే ప్రజలకు ఒక భద్రత, భరోసా. అందుకే ఇప్పటికీ ఇందిరమ్మను ప్రజలు గుండెల్లో పెట్టుకుంటున్నారు. ధరణి కారణంగా భూ యజమానికి తెలియకుండానే చేతులు దాటిపోయేలా చేసింది. కాళ్లకింద నేల కదిలిపోయినా పేదలు వారి ఆవేదనను చెప్పుకోడానికి మార్గం లేకుండా చేసింది.ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మా సీఎం రేవంత్‌రెడ్డి గారి సూచన మేరకు ధరణి కష్టాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి భూ నిపుణులతో ఒక కమిటీని ఏర్పాటు చేశాం.  రెవెన్యూ చట్టాలను ఈ కమిటీ అధ్యయనం చేసింది. ప్రజల నుంచి చట్టం రావాలనే ఉద్దేశంతో అదే రోజున సీసీఎల్ఏ వెబ్‌సైట్‌లో కూడా ముసాయిదా బిల్లును అందుబాటులో ఉంచాం. దాదాపు పాతిక రోజుల పాటు ప్రజా ప్రతినిధులు, రైతుసంఘాల ప్రతినిధులు, మేధావులు, సామాన్య ప్రజానీకం, రిటైర్డ్ అధికారుల నుంచి సలహాలు, సూచనలను స్వీకరించాం. అన్ని జిల్లాల్లో కలెక్టర్లు సదస్సులు నిర్వహించి అభిప్రాయాలను స్వీకరించారు.

చివరకు 2020 చట్టంలో ప్రధాన పాత్ర పోషించిన తన్నీరు హరీశ్‌రావు, మాజీ ఎంపీ వినోద్ కుమార్ సూచనలు కూడా స్వీకరించాం. ఒక చట్టం మీద ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం. భవిష్యత్తులో భూ వివాదాలకు తావు లేకుండా ఎంజాయ్‌మెంట్ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం చేస్తామని అన్నారు. రిజిస్ట్రేషన్ దస్తావేజుల ద్వారా వచ్చే మ్యుటేషన్ జరిగేటప్పుడు ఏవైనా తప్పులు జరిగితే అప్పీల్ చేసుకునే వ్యవస్థ (అథారిటీ)ని ఏర్పాటు చేస్తున్నాం. ఏదైనా పనికొచ్చేదున్నదంటే... రిజిస్ట్రేషన్, ఆ వెంటనే మ్యుటేషన్ జరిగే వెసులుబాటే. కానీ దురదృష్టవశాత్తూ తప్పులకు పరిష్కారం చూపే వ్యవస్థే లేదు. సేల్ డీడ్, వారసత్వం ... కాక కోర్టు ద్వారా వచ్చే, ఓఆర్సీ, 38–ఈ తదితర మొత్తం 14 రకాల భూమి హక్కులపై మ్యుటేషన్ పవర్స్ ను ఆర్డీవో ....సాదా బైనామా ... : 2020 నవంబరు 10 వరకు ఆన్‌లైన్‌లో వచ్చిన సుమారు 9.24 లక్షల దరఖాస్తులకు పరిష్కారం...చూపుతామని అన్నారు. దేశంలో ప్రతీ పౌరుడికి ఆధార్ నెంబర్ ఎలా ఉంటుందో మన రాష్ట్రంలో భూములకూ భూధార్ నంబర్...తెస్తామని అన్నారు.  2014కు ముందు రెవెన్యూ రికార్డుల నిర్వహణ, జమాబందీ ఎలా ఉండేదో ఇకపైనా అదే విధంగా కొనసాగిస్తాం. త్వరలోనే ప్రతీ రెవెన్యూ గ్రామానికి ఒక అధికారిని నియమిస్తాం. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. భూ వివాదాల గ్రీవెన్స్, అప్పీళ్ల కోసం లాండ్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు... అవసరాన్ని, ప్రాంతాన్ని బట్టి సంఖ్యపై ప్రభుత్వ నిర్ణయం...ఉంటుందన్నారు. ప్రభుత్వ ఆస్తుల్ని, రికార్డుల్ని ఉద్దేశపూర్వకంగా ఎవరైనా తారుమారు చేస్తే సీసీఎల్ఏ ద్వారా రివిజన్ చేసుకునే ఆప్షన్ ను ఈ చట్టంలో పొందుపరుస్తున్నాం. ప్రభుత్వ అధికారులపై చర్యలు: ప్రభుత్వ ఆస్తుల్ని ఉద్దేశపూర్వకంగా తారుమారు చేసే అధికారులపై  చర్యలు తీసుకుని శిక్షించే అధికారాన్ని ఈ చట్టం ద్వారా తీసుకొస్తున్నాం అన్నారు. 2014 కి ముందు పాస్ బుక్కులు కలిగి ఉంది అనుభవదారుడిగా పొసిషన్ లో ఉన్న వారు ధరణి తరువాత రోడ్డున పడ్డారు. గత ప్రభుత్వం ఈ అంశాన్ని పూర్తిగా విస్మరించింది. భూ భారతిలో పట్టాదారులు, అనుభవదారులు అభద్రతాభావానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఈ చట్టం వీరికి సముచిత స్థానం కల్పిస్తాం.రెవెన్యూ రికార్డులు టాంపరింగ్ జరగకుండా కంప్యూటర్ రికార్డులతో పాటు నిర్ణీత కాల వ్యవధిలో మాన్యువల్ కాపీని కూడా రెవెన్యూ కార్యాలయాలలో భద్రపరుస్తాం అన్నారు. గత ప్రభుత్వం కొన్ని వివరాలను బహిర్గతం కాకుండా లాకర్లలో బంధించింది. ఇప్పుడు భూ–భారతితో ఎవరైనా ఎక్కడి నుంచైనా చూసుకునేలా డిస్‌ప్లే చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురికాకుండా ఎవరైనా భూ భారతి ద్వారా ప్రభుత్వానికి తెలియ చేయవచ్చు. ఆ భూముల్ని పరిరక్షించేలా ఈ చట్టాన్ని రూపొందిస్తున్నాం. భూ–భారతిలో దరఖాస్తు చేసుకున్న భూములున్న ఆసాములకు వారి మొబైల్ నెంబర్లకే అప్‌డేట్స్ వెళ్ళే సౌకర్యాన్ని కల్పిస్తున్నాం. గతంలో ధరణి కారణంగా అన్యాక్రాంతమైన భూముల వివరాలను భూ భారతి ద్వారా బట్టబయలు చేస్తాం.  2014కు ముందు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల దగ్గర ఉన్న ప్రభుత్వ భూముల జాబితాలోని రెవెన్యూ, ఎండోమెంట్, వక్ఫ్, భూదాన్, ఫారెస్ట్ తదితర భూముల వివరాలను ధరణిలోని డేటాతో పోల్చి చూసి అన్యాక్రాంతమైన భూముల వివరాలను బహిర్గతం చేస్తాం. ప్రభుత్వ భూముల్ని ఆక్రమించినవారు ఎంత పెద్దవారైనా వదిలేది లేదు.

# నెల్లూరు జిల్లాలో బాలుడికి జికా వైరస్

మొదటిపేజీ తరువాయి..

చెందిన ఆరేళ్ల బాలుడికి జికా వైరస్ సోకినట్లు ప్రచారం జరిగింది. మంత్రి ఆదేశాలతో జికా వైరస్ అనుమానాలపై జిల్లా యంత్రాంగం స్పందించింది. 'అనారోగ్యానికి గురైన బాలుడికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకున్నాం. కార్పొరేట్ వైద్యం కోసం చెన్నై తరలించాం. వ్యాధి నిర్ధరణ కోసం బాలుడి బ్లడ్ శాంపిల్స్‌ను అధికారులు పుణే ల్యాబ్‌కు పంపించారు. జీజీహెచ్ వైద్యులతో పాటు వెంకటాపురం గ్రామానికి ప్రత్యేక వైద్య బృందాలు వెళ్లాయి. బాలుడి కుటుంబ సభ్యులతో పాటు, గ్రామస్థులకు వైద్యపరీక్షలు చేస్తున్నారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు.

# లగచరల్ దాడి కేసులో ఊరట

మొదటిపేజీ తరువాయి..

చేసింది. పట్నం నరేందర్ రెడ్డితో పాటు సురేష్, మిగతా నిందితులు అందరికీ బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. పట్నం నరేందర్ రెడ్డి రెండు 50 వేల ష్యూరిటీలు, మిగతా వారు 20 వేల పూచీకత్తు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. మూడు నెలల పాటు ప్రతి బుధవారం పోలీసుల ముందు విచారణ హాజరుకావాలని పట్నం నరేందర్ రెడ్డికి ఆదేశాలు జారీ చేసింది. వికారాబాద్ జిల్లా లగచర్లలో ఫార్మా కంపెనీ స్థాపనపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం వెళ్లిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ , ఇతర రెవెన్యూ అధికారులపై స్థానికుల దాడి జరిగింది. ఈ దాడిలో అధికారులు ప్రయాణిస్తున్న వాహనాలను రాళ్లతో ధ్వంసం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లిన అధికారులపై దాడి జరగడంతో రాష్ట్ర రాజకీయాల్లో కలకలం రేపింది. కాంగ్రెస్ పార్టీ ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ పార్టీ హస్తం ఉందని ఆరోపించింది. స్థానికులను రెచ్చగొట్టి అధికారులపై దాడి చేయించారని కాంగ్రెస్ విమర్శలు చేసింది. బీఆర్ఎస్ నేతల ఆదేశాల మేరకు కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి తన అనుచరుడు భోగమోని సురేష్‌తో కలిసి ఈ దాడి ఎ÷–లాన్ చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

# 28న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం

మొదటిపేజీ తరువాయి..

రూ.430 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ టెర్మినల్ ప్రారంభానికి ముహూర్తం ఖరారైంది. ఈ స్టేషన్ భవనంలో ఆరు ఎస్కలేటర్లు, ఏడు లిఫ్టులు, ఆరు బుకింగ్ కౌంటర్లు, పురుషులు, మహిళలకు వేర్వేరు వెయిటింగ్ హాళ్లు, హైక్లాస్ వెయిటింగ్ ఏరియా, గ్రౌండ్ ఎ÷–లోర్‌లో ఎగ్జిక్యూటివ్ లాంజ్ ఉంది. మొదటి అంతస్తులో కెఫెటేరియా, రెస్టారెంట్, రెస్ట్‌రూమ్ సౌకర్యాలు ఏర్పాటు చేశారు. కొత్త డిజైన్‌లో ప్రయాణికుల రాకపోకలకు విశాలమైన స్థలం (కాన్కోర్స్), ముందువైపు ప్రకాశవంతమైన లైటింగ్‌తో ఆధునిక ఎలివేషన్‌ను తీర్చిదిద్దారు. ప్రయాణికులకు ఉచిత వై÷ సదుపాయం కల్పించనున్నారు. హైదరాబాద్ శివారులోని ఈ టెర్మినల్ అందుబాటులోకి వచ్చాక.. పలు రైళ్లు ఇక్కడి నుంచే ప్రారంభం కానున్నాయి. తద్వారా జంటనగరాల్లోని ప్రధాన రైల్వేస్టేషన్లపై ఒత్తిడి తగ్గించాలనేది రైల్వే శాఖ లక్ష్యం.ఈ టెర్మినల్ అందుబాటులోకి వచ్చాక నగరంలోని నాంపల్లి, కాచికూడ, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లపై ప్రయాణికుల ఒత్తిడి గణనీయంగా తగ్గిపోనుంది. ఇక్కడి నుంచే నగరం నలుమూలలకు ప్రయాణికులు సులువుగా చేరుకునే అవకాశం ఉంటుంది. ఇప్పటికే నడుస్తున్న రైళ్లకు అదనంగా కొత్తగా మరో 25 జతల రైళ్లు ఇక్కడి నుంచి పరుగుల తీయనున్నాయి. లక్షల్లో ప్రయాణికులు రాకపోకలు సాగించనున్నారు. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజారవాణా వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు చేపట్టింది.

## అమిత్ షా వ్యాఖ్యలపై

# కాంగ్రెస్ భగ్గు

మొదటిపేజీ తరువాయి..

మరోసారి రుజువైంది. భారత రాజ్యాంగానికి బదులు మనుస్మృతిని తొలిరోజు నుండే అమలు చేయాలని సంఘ్‌పరివార్ భావిస్తోందని అన్నారు. 'నాలాంటి కోట్లాది మంది ప్రజలకు అంబేద్కర్ భగవంతుడి కంటే తక్కువేమీ కాదు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, వెనుకబడిన తరగతులు , పేదలకు ఆయన ఎప్పటికీ గొప్పవాడేనని బిజెపి నేతలు అర్థం చేసుకోవాలి' ఖర్గే ఎక్స్‌లో పేర్కొన్నారు. మంగళవారం రాజ్యసభలో చర్చ నేపథ్యంలో అంబేద్కర్‌ను ప్రస్తావిస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతోన్న సంగతి తెలిసిందే. హోంమంత్రి వ్యాఖ్యలను విపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అంబేద్కర్ చిత్రాలు ప్రదర్శిస్తూ పార్లమెంట్ ప్రాంగణంలో ఎంపీలు నిరసన తెలిపారు. అలాగే అమిత్ షా రాజీనామాను డిమాండ్ చేశాయి. ఆ నిరసనల్లో రాహుల్ గాంధీ కూడా పాల్గొన్నారు. రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌పై తాను అనుచిత వ్యాఖ్యలు చేశానంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా . కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్‌కు, రాజ్యాంగానికి, రిజర్వేషన్లకు వ్యతిరేకమని ఎదురుదాడికి దిగారు. అంతేకాకుండా కాంగ్రెస్ నేతలు రాజ్యాంగ విలువలను ఉల్లంఘించారని ఆరోపించారు. పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి తాను చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరించదని, ఆయనను ఎప్పటికీ, కనీసం కలలోనూ అవమానించనలేని పార్టీ నుంచి వచ్చినట్లు పేర్కొన్నారు. దిల్లీలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈమేరకు స్పష్టత ఇచ్చారు.'కాంగ్రెస్ రాజ్యాంగ వ్యతిరేక పార్టీ. ఆయనకు భారతరత్న ఇవ్వలేదు. కేంద్రంలో బీజేపీ మద్దతు ఉన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మరణానంతరం ఆయనకు భారతరత్న ఇచ్చింది. కాంగ్రెస్ ఏనాడూ అంబేద్కర్ స్మారకాన్ని నిర్మించలేదు. బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్‌ను ఎంతో గౌరవించింది. ఎలాంటి గందరగోళం లేకుండా స్పష్టంగా ఉన్న నా ప్రసంగం రాజ్యసభ రికార్డుల్లో ఉంది. కలలో కూడా అంబేద్కర్ ఆలోచలను అవమానించలేని పార్టీ, సిద్ధాంతం నుంచి వచ్చా. ఎమర్జెన్సీ విధించడం ద్వారా రాజ్యాంగ విలువలను ఉల్లంఘించింది. ఆ వాస్తవాలన్నీ బయటకు రాగానే కాంగ్రెస్ తన పాత ట్రిక్కులను ఉపయోగించి వాస్తవాలను వక్రీకరిస్తుంది' అని అమిత్ షా మండిపడ్డారు.

# లగచరల్ దాడి కేసులో ఊరట

**నిందితులకు బెయిల్ మంజూరు**
**బీఆర్ఎస్ నేత పట్నం నరేందర్ రెడ్డికి బెయిల్**

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): లగచర్లలో అధికారులపై దాడి కేసులో నిందితులందరికీ నాంపల్లి ప్రత్యేక న్యాయస్థానం బెయిల్‌ను మంజూరు

మిగతా1 2లో..

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

# నెల్లూరు జిల్లాలో బాలుడికి జికా వైరస్

**వ్యాధి నిర్ధారణ కోసం పూణెకు బ్లడ్ శాంపిల్స్: ఆనం**

నెల్లూరు,డిసెంబర్18(ప్రజాజ్యోతి): శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో జికా వైరస్ కలకలం రేపుతోంది. ఈ ఘటనపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పందించారు. మర్రిపాడు మండలం వెంకటాపురం గ్రామానికి

మిగతా 2లో..

ఆదిలాబాద్, హైదరాబాద్ | గురువారం, 19 డిసెంబర్ 2024 | సంపుటి: 17 | సంచిక: 221 | పేజీలు: 12 | వెల: రూ.5
RNI No : TELTEL/2008/24799
శ్రీ క్రోధి నామ సంవత్సరం , మార్గశిర మాసము , దక్షిణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:29 AM , సూర్యాస్తమయం : 05:54 PM. దిన ఆనందాది యోగము : ముసల యోగము, ఫలితము: దుఃఖదాయకమైనది.
Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# జేపీసీ సభ్యుల పేర్లు ఖరారు చేసిన పార్టీలు

- కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పేరు ప్రతిపాదన
- పరిశీలనలో మరికొందరి పేర్లు
- బీజేపీ నుంచి ప్యానెల్ సభ్యుల నియామకం ఖరారు
- ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లు ప్రతిపాదన
- తృణమూల్ కాంగ్రెస్ నుండి జేపీసీకి ఇద్దరి ప్రతిపాదన
- బిల్లుపై అధ్యయనానికి కమిటీలో 31మందితో కమిటీ



న్యూఢిల్లీ,డిసెంబర్ 18(ప్రజాజ్యోతి): జమిలి ఎన్నికల బిల్లులను సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపేందుకు ప్రభుత్వం సిద్ధమైన వేళ జేపీసీలో తమ తరఫు నుంచి ప్రాతినిధ్యం వహించే సభ్యుల పేర్లను పార్టీలు ఖరారు చేస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ నాయకురాలు ప్రియాంక గాంధీ పేరును ప్రతిపాదించినట్లుగా సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రియాంకతో పాటు మనీష్ తివారీ, సుఖ్‌దేవ్ భగత్, రణదీప్ సూర్జేవాలా పేర్లను కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసినట్లు సమాచారం. బీజేపీ నుంచి ఎంపీలు రవిశంకర్ ప్రసాద్, నిశికాంత్ దుబే పేర్లను ప్యానెల్ సభ్యులుగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరోవైపు

మిగతా 2లో..

## ఎన్‌హెచ్‌ఆర్‌సి చైర్మన్ నియామకానికి కసరత్తు

**ప్రధానితో విపక్ష నేత రాహుల్ భేటీ**

న్యూఢిల్లీ,డిసెంబర్18(ప్రజాజ్యోతి): జాతీయ మానవహక్కుల కమిషన్ ఛైర్మన్ నియామకానికి కసరత్తు మొదలయ్యింది. ఈ క్రమంలో పార్లమెంట్ ప్రాంగణంలో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. బుధవారం ప్రధానమంత్రి కార్యాలయంలో పీఎం మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ భేటీ అయ్యారు. జాతీయ మానవహక్కుల కమిషన్ నియామకం విషయమై ఈ భేటీ జరిగింది. ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్మన్‌ను ఎంపిక చేసే కమిటీలో పీఎం, కేంద్ర హోంమంత్రి, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ ఛైర్మన్, ఉభయ సభల్లో ప్రతిపక్ష నేతలు సభ్యులుగా ఉంటారు. అయితే ప్రస్తుతానికి మోదీ, అమిత్‌షా, ఖర్గే, రాహుల్ మధ్యే సమావేశం జరిగింది. పలు కీలక అంశాల్లో ఇలా విపక్షాలతో కలిసి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది.

### అమిత్ షా వ్యాఖ్యలపై
# కాంగ్రెస్ భగ్గు

**పార్లమెంట్ ఆవరణ ముందు అంబేద్కర్ చిత్రాలతో నిరసన**

**రాజ్యాంగ వ్యతిరేక పార్టీ కాంగ్రెస్**

**కలలో కూడా అంబేద్కర్‌ను అవమానించని పార్టీ మాది**

**కావాలనే వ్యాఖ్యలపై కాంగ్రెస్ దుష్ప్రచారం**

**కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టత**



న్యూఢిల్లీ,డిసెంబర్18(ప్రజాజ్యోతి): కేంద్ర హోం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలంటూ ప్రతిపక్ష కూటమి ఇండియా బ్లాక్ బుధవారం పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక సహా పలువురు ఎంపిలు ఈ నిరసనలో పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటాలతో చేబూని, జై భీమ్, అమిత్‌షా క్షమాపణలు చెప్పాల్సిందే అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్, వామపక్షాలతో పాటు ఆర్‌జెడి, డిఎంకె, ఆప్ పార్టీలు ఆందోళన చేపట్టాయి. మనుస్మృతిని విశ్వసించే వారు అంబేద్కర్‌తో విభేదిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే కూడా అమిత్‌షాపై విరుచుకుపడ్డారు. హోం మంత్రి బాబాసాహెబ్‌ను అవమానించడం ద్వారా బిజెపి-ఆర్‌ఎస్‌ఎస్ జాతీయ పతాకానికి వ్యతిరేకమని, వారి పూర్వీకులు ఆశోక చక్రాన్ని వ్యతిరేకించారని

మిగతా 2లో..




## అవినీతిపై చర్యకు ప్రధాని
# వెనుకడుగు

**ఆదానీ అవినీతికి మోడీ ముసుగు**

**ఆదానీ అవినీతిపై జెపిసి వేయాల్సిందే**

**అవసరమైతే రాష్ట్రపతిభవన్ ముందూ ధర్నా**

**ధర్నాలో సిఎం రేవంత్, డిప్యూటి సిఎం భట్టి, మంత్రులు**

**హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా**

**రాజ్‌భవన్ ముందు ధర్నాకు దిగిన ప్రభుత్వ పెద్దలు**

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): భారత వ్యాపార వ్యవస్థలు అవినీతిలో కూరుకు పోయాయని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. వ్యాపారాలు చేయాలంటే లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ 75 ఏళ్లుగా దేశ ప్రతిష్ఠను పెంపొందించిందని చెప్పారు. అదానీ, ప్రధాని కలిసి దేశం పరువు తీశారని ఆరోపించారు. ప్రపంచ దేశాల ముందు భారత్ పరువును తాకట్టుపెట్టారని ఆక్షేపించారు. ఆదానీని ప్రధాని వెనకేసుకుని వచ్చినా, అమెరికా మాత్రం వదలదని హెచ్చరించారు. ఆదానీపై చర్యలకు ఢిల్లీలో కూడా ధర్నాకు వెనకాడబోమని సిఎం రేవంత్ హెచ్చరించారు. మణిపూర్ అల్లర్లు, అదానీపై వచ్చిన ఆర్థిక అవకతవకల ఆరోపణల అంశంలో కేంద్రం వైఖరికి నిరసనగా తెలంగాణ కాంగ్రెస్ నేతలు 'చలో రాజ్‌భవన్' చేపట్టారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో సీఎం బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. 'అదానీ సంస్థలు అమెరికాలో లంచాలు ఇవ్వజూపాయి. చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ఎఫ్‌బీఐ నివేదించడంతో అక్కడి ప్రభుత్వం చర్యలకు పూనుకుంది. దేశం పరువును మంటగలిపిన అదానీపై విచారణ జరగాలి. దీనిపై విచారణకు జేపీసీ నేతృత్వం

మిగతా 12లో..

**ప్రధాని -అదానీ ఒక్కటై ప్రపంచ దేశాల ముందు భారత పరువు తీస్తున్నారంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల కోసం ప్రభుత్వాలకే లంచం ఇవ్వాలని చూసి దొరికిపోయిన అదానీపై కేంద్రం ఎందుకు విచారణ చేయడం లేదన్న సీఎం.. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీ విధానం ఏంటని సూటిగా ప్రశ్నించారు. కేసీఆర్, అతని కుటుంబ సభ్యులకు చిత్తశుద్ధి ఉంటే అదానీ వ్యవహారంలో వారు ఎవరి వైపో స్పష్టంగా తెలియజేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ పిలుపు మేరకు చలో రాజ్ భవన్ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ పార్టీపై అనేక విమర్శలు చేశారు.**

# ధరణి స్థానంలో భూభారతి

## ఇక పక్కాగా రెవెన్యూ రికార్డులు

- ప్రజలకు భరోసానిచ్చేలా కొత్త చట్టం
- ధరణి సమస్యలకు చెక్‌పెట్టే విధంగా మార్పులు
- అన్ని వర్గాలతో చర్చలు.. సలహాలతో కొత్త చట్టం
- వివాదాల పరిశీలనకు కొత్తగా ట్రిబ్యునల్ ఏర్పాటు
- గ్రామానికో రెవెన్యూ అధికారి నియామకం
- అసెంబ్లీలో కొత్త రెవెన్యూ చట్టం తెచ్చిన ప్రభుత్వం
- గత పాలకుల ధరణి మోసాలను ఎండగట్టిన పొంగులేటి



హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): ధరణిలో జరిగిన అవతవకలను అరికట్టి, రైతులకు న్యాయం చేయాలన్న సంకల్పంతోనే భూభారతిని తీసుకుని వస్తున్నామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి తెలిపారు. భేషజాలకు పోయి 'ధరణి'ని మార్చడం లేదని.. ప్రజాసమస్యల పరిష్కారానికే ఆ పోర్టల్‌ను రద్దు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన పోర్టల్ వల్ల 4 నెలలు రిజిస్ట్రేన్లు జరగలేదన్నారు. శాసనసభలో 'భూభారతి' బిల్లును పొంగులేటి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ధరణితో అనేక మంది ఇబ్బందులు పడిన మాట వాస్తవం. ఆ పోర్టల్‌ను బంగాళాఖాతంలో వేస్తామని హామీ ఇచ్చాం.. ఇప్పుడు వేస్తున్నాం. ధరణి స్థానంలో భూభారతిని తీసుకొస్తున్నాం. భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు లిఖితపూర్వకంగా సూచించిన అంశాలను పొందుపరిచాం. ముసాయిదా బిల్లును 40 రోజులు వెబ్‌సైట్‌లో ఉంచాం. ఎమ్మెల్యేలు, మేధావులు ఇచ్చిన అంశాలను డ్రాఫ్ట్‌లో పెట్టాం. రాష్ట్రంలోని 33 కలెక్టరేట్లలో ఒకరోజు చర్చ కూడా నిర్వహించాం. 18 రాష్ట్రాల్లో ఆర్ఓఆర్ చట్టాలను పరిశీలించి భూభారతి తీసుకొచ్చాం. ప్రతి గ్రామానికి ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తాం. భూ వివాదాలపై అప్పీలుకు ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తాం. అనుభవదారుల కాలాన్ని కూడా ఈ కొత్త బిల్లులో పొందుపరిచాం. 33 మాడ్యూల్స్‌తో ఉన్న దాన్ని 6 మాడ్యూల్స్‌తో పునఃప్రక్షాళన చేస్తున్నాం'అని పొంగులేటి సభలో వివరించారు. తెలంగాణలో సామాన్యుల భూహక్కుల పరిరక్షణే ధ్యేయంగా 2024 ఆర్వోఆర్ -భూభారతి చట్టాన్ని రూపొందించామని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఇటువంటి అద్భుతచట్టాన్ని ప్రవేశపెట్టే అవకాశం తనకు లభించడం మరచిపోలేని

మిగతా 2లో..

## 28న చర్లపల్లి టెర్మినల్ ప్రారంభం


**ఆధునీకరించిన చర్లపల్లికి ప్రారంభోత్సవం**

**మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలసి కిషన్‌రెడ్డి రాక**

**రూ.430 కోట్లతో అత్యాధునిక సౌకర్యాల కల్పన**

హైదరాబాద్,డిసెంబర్18(ప్రజాజ్యోతి): ఆధునీకరించిన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను ఈనెల 28న రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, మరో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు. దీంతో ఇది మహానగరం సిగలో మరో మణిహారం కానుంది. అత్యంత ప్రతిష్ఠాత్మకంగా సుమారు

మిగతా 2లో..



## దమ్ముంటే చర్చ పెట్టండి..
# నేను రెడీ

**ఫార్ములా-ఈ రేసింగ్‌పై శాసనసభలో చర్చకు రెడీ**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్**

**చర్చకు అనుమతి ఇవ్వాలని స్పీకర్‌కు బీఆర్ఎస్ లేఖ**




హైదరాబాద్, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి): దమ్ముంటే ఫార్ములా ఈ రేస్ అంశంపై శాసనసభలో చర్చ పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సవాల్ విసిరారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో మీ ప్రభుత్వం కొన్ని నెలలుగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం మీద, ముఖ్యంగా నా మీద అనేక నిరాధార అరోపణలు చేస్తున్నది. ఇదే విషయం మీద ఈ వారం మీ ఆధ్వర్యంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో గంటన్నర సేపు చర్చ కూడా జరిగినట్టు వార్తా కథనాలు వచ్చాయి. ఇదే అంశం మీద కేసులు నమోదు చేస్తామని, గవర్నర్ ఆమోదం వచ్చిందని రకరకాల లీకులు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి మీడియాకు ఇస్తున్నారు. ఈ అంశం మీద నాలుగు గోడల మధ్య చర్చ కన్నా రాష్ట్ర శాసన సభలో నాలుగు కోట్ల మంది ప్రజల ముందు చర్చ జరిగితే నిజానిజాలు ఏమిటో అందరికీ తెలుస్తాయని కేటీఆర్ తన లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రానికి, హైదరాబాద్ నగరానికి మంచి జరగాలనే సదుద్దేశంతో గత ప్రభుత్వం ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులతో

మిగతా 2లో..

## జనవరి 9న భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్

**నాగర్ కర్నూల్,డిసెంబర్ 18ప్రజా జ్యోతి**

ఐదవ భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ 2025 బిఎస్టిఎఫ్ ఈవెంట్ మధ్యప్రదేశ్లోని భోపాల్ రాజధానికి దగ్గరలో ఉన్న బుర్హాన్ పూర్ లో జనవరి 9వ తేదీ నుండి 11వ తేదీ వరకు నిర్వహించబడుతుందని విద్యాశాఖ కార్యాలయం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులకు,ఉపాధ్యాయులకు శాస్త్రీయ దృక్పథం అవగాహన కల్పించడం కోసం దేశంలో దాదాపు 20 రాష్ట్రాలలో చురుకుగా పని చేస్తూ దేశవ్యాప్తంగా అనేక సైన్స్ కార్యక్రమాలు నిర్వహించడంలో భాగంగా భారతీయ సైన్స్ టెక్నో ఫెస్టివల్ను నిర్వహిస్తారని, నేషనల్ టీచర్ సైంటిస్ట్ కౌన్సిల్,రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్,సర్దార్ పటేల్ ఎడ్యుకేషన్ ట్రస్ట్,ఇండియన్ ప్లానెట్ సొసైటీ (ముంబై) బాబా నేషనల్ రీసెర్చ్ అకాడమీ, నేషనల్ చిల్డ్రన్స్ మ్యాత్స్ అకాడమీ( ఇండియా), డాక్టర్ అబ్దుల్ కలాం నేషనల్ కౌన్సిల్ ఆఫ్ యంగ్ సైంటిస్ట్ ఇండియా తదితర సంస్థలు కలిసి దేశవ్యాప్తంగా విద్యార్థుల మధ్య సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తున్నారు.భారతదేశంలో ఒకే ఒక జాతీయ ఉత్తమ సైన్స్ ఉపాధ్యాయ అవార్డును మన నాగర్కర్నూల్ జిల్లా వాసి చిన్న ముద్దునూర్ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు తలుపునూరు రాజశేఖర్ రావు కి ఇవ్వడం జరుగుతుందని,రామన్ సైన్స్ టెక్నాలజీ ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీ డాక్టర్ సివి జోషి,ఇస్రో శాస్త్రవేత్త దిలీప్ భట్, ఆల్ ఇండియా మ్యాత్స్ గురువుగా పిలువబడే బి.ఎన్.రావు చేతులమీదుగా రాజశేఖర్ రావు కు అవార్డును ప్రధానం చేస్తారని అన్నారు.



## రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 18ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రామ్ నగర్ కాలనీలో గల సీతారామస్వామి దేవాలయంలో బుధవారం ధనుర్మాస ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు మూడవ రోజు నుండి వచ్చేనెల సంక్రాంతి పండుగ



వరకు ప్రత్యేకంగా 30 రోజులపాటు రామాలయంలో ధనుర్మాస ప్రత్యేక పూజలు తెల్లవారుజామున 5:00 నుండి విశేషంగా నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు ప్రతిరోజు ఉదయం ఐదు గంటలకు సుప్రభాత సేవ తిరుప్పావై సేవ కాలం ప్రత్యేక భజనలు ప్రత్యేక నైవేద్యాలు ఊరేగింపు ప్రతిరోజు పాశురం యొక్క విశిష్టత ప్రవచనా తీర్థ ప్రసాదాల వితరణ అనంతరం గోదాదేవి అమ్మవారికి కుంకుమార్చన పుష్పార్చన అష్టోత్తర ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఇతర వివరాలకు 9440981253 ని సంప్రదించాలని కోరారు.

## 9వ రోజుకు చేరిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

**నాగర్ కర్నూల్ (టౌన్),డిసెంబర్ 18ప్రజా జ్యోతి**

విద్యాశాఖలోని సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె 9వ రోజుకు చేరింది.సమ్మెలో భాగంగా బుధవారం ఉద్యోగులు పట్టణంలో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడాలో మానవహారం నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి తమ హక్కులను సీఎం రేవంత్ రెడ్డి



నెరవేర్చాలని కోరారు.నిన్న మరణించిన ఎస్ ఏ ఉద్యోగి హైమావతి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి హైమవతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ హనుమకొండ లోని ఏకశిలా పార్కు దీక్ష శిబిరంలో ఇచ్చిన హామీ మేరకు సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని,తక్షణమే పేస్కేల్ అమలు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వా నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని, హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రకాష్,సందీప్,సాయికుమార్, సుధాకర్,కురుమయ్య మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## టీ వనం సెంటర్ ను ప్రారంభించిన ఎస్సైలు

### నిరుద్యోగులు స్వయం ఉపాధితో బ్రతకాలి




**గద్వాల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 18:**

గద్వాల్ జిల్లా కేంద్రంలో టి వనం సెంటర్ ను ప్రారంభించిన ఎస్సైలు,గద్వాల్ మండలం గద్వాల్ రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో టి వనం సెంటర్ ను ప్రారంభించడానికి ముఖ్య అతిథులుగా నరేష్,కిరణ్ కుమార్ ఆహ్వాన మేరకు గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు కలిసి బుధవారం టి వనం సెంటర్ ను ప్రారంభించారు.అనంతరం ఎస్సైలు మాట్లాడుతూ,,ప్రతి నిరుద్యోగులు స్వయం ఉపాధి ని కల్పించుకొని నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించాలని గద్వాల్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ మరియు ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు సూచించారు.టీ వనం సెంటర్ కు వస్తున్న ప్రజలకు శుభ్రతతో రుచికరమైన టి,అందజేసి వినియోగదారులను ఆకట్టుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కిరణ్ కుమార్,నరేష్ కుమార్, పాండు ముదిరాజ్. యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారి ఏడాది అయిన మారని సీఎం బొమ్మ

**-బాలనగర్ తాసిల్దార్ కార్యాలయంలో ధరణి బోర్డులో దర్శనమిస్తున్న మాజీ సీఎం కేసీఆర్**

**జడ్చర్ల డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి)**



ఇంకా అక్కడ సీఎం కేసీఆర్ అనే భ్రమలో ఉన్నారు అక్కడి అధికారులు తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణం స్వీకారం చేసి సంవత్సరం పూర్తి అయినా ఇంకా పాత సీఎం కేసీఆర్ బొమ్మలతోని బోర్డులు దర్శనమిస్తుండడంతో నియోజకవర్గం లోని బాలనగర్ తాసిల్దార్ కార్యాలయానికి కార్యాలయం కి వెళ్లే వారికి మన సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్ అనే ఆలోచన కలిగిస్తుంది.

తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోయి నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయి ధరణి పోర్టల్ కూడా పూర్తిగా ప్రక్షాళన అయింది కానీ బాలానగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్న ధరణి కార్యాలయానికి ఉన్న బోర్డులో ఇంకా మాజీ సీఎం కేసీఆర్ బొమ్మ దర్శనమిస్తుంది బాలనగర్ తాసిల్దార్ కార్యాలయం వద్ద ధరణి పోర్టల్ కార్యాలయానికి గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం కేసీఆర్ ఫోటోతో బోర్డు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం మారిన వెంటనే నూతన సీఎం ఫోటోతో బోర్డు ఏర్పాటు చేయాల్సి ఉంది కానీ నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన కూడా ఇప్పటికీ పాత సీఎం కేసీఆర్ బొమ్మ దర్శనమిస్తుండడంతో ఇక్కడ అధికారుల తీరుపై పరువు విస్మయం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు పాత సీఎం ఫోటోను తొలగించి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఫోటోతో నూతన బోర్డు ఏర్పాటు చేస్తారో లేదో వేచి చూడాలి.

## భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

### -అదనపు కలెక్టర్ సీతారామారావు

**నాగర్ కర్నూల్, డిసెంబర్ 18ప్రజా జ్యోతి**

భూ సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కె. సీతారామారావు అధికారులను ఆదేశించారు.బుధవారం




సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ,నీటిపారుదల శాఖ, సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ శాఖలకు సంబంధించిన అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సంవత్సరం ఆయన మాట్లాడుతూ నాగర్కర్నూల్ జిల్లాలోని వివిధ సాగునీటి ప్రాజెక్టులైన మహాత్మా గాంధీ కల్వకుర్తి, పాలమూరు రంగారెడ్డి,మార్కండేయ, అచ్చంపేట ప్రాజెక్టు,కర్నే తండా ప్రాజెక్టు, డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణం ప్రక్రియను వేగవంతం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు.మహాత్మా గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్లో భాగంగా సేకరించాల్సిన మొత్తం భూమి 25237.13 ఎకరాలకు గాను 21613.87 ఎకరాలు సేకరించామని,ఇంకా 3633.26 ఎకరాల భూమి సేకరాల్సి సేకరించాల్సి ఉందని సంబంధిత అధికారులు త్వరతగా భూ సేకరణ జరపాలని అధికారులను ఆదేశించారు.నేషనల్ హైవే 167 కు సంబంధించిన భూసేకరణను త్వరతగతిన పూర్తి చేయాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు ఉన్నతాధికారుల దృష్టికి తేవాలని,ఈ విషయంలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఎం జి కే ఎల్ ఐ డిప్యూటీ కలెక్టర్ అరుణారెడ్డి, పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్పెషల్ డిప్తి కలెక్టర్ యాదగిరి, నాగర్ కర్నూల్ ఆర్డిఓ సురేష్, అచ్చంపేట ఆర్డిఓ మాధవి, కల్వకుర్తి ఆర్డిఓ శ్రీను, డిఈ, ఈఈ,ఏఈ లు,సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వేను వేగంగా పూర్తి చేయాలి:జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

### మద్దూర్ మండలంలో సర్వేను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్18:**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే యాప్ లోని అన్ని వివరాలను సమగ్రంగా నమోదు చేసి సర్వేను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు.బుధవారం మద్దూరు మండల మండల





కేంద్రంతో పాటు మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో కొనసాగుతున్న సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సర్వేను దరఖాస్తుల వారీగా క్షుణ్ణంగా పరిశీలించి చేయాలన్నారు. సర్వేలో ఏమైనా అనుమానాలు వస్తే ఉన్నతాధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు.రోజుకు ఎన్ని ఇండ్ల సర్వే పూర్తవుతుందని సిబ్బందిని అడిగారు. ఇంటి డాక్యుమెంట్లను ఆమె పరిశీలించారు. ఒక్క దరఖాస్తును కూడా వదలకుండా సర్వే చేయాలని చెప్పారు.అయితే కొన్ని తండాలలో కొందరు వలస వెళ్లడంతో ఇళ్లు తాళాలు వేసి ఉన్నాయని సర్వే సిబ్బంది కలెక్టర్ కు దృష్టికి తీసుకువెళ్లగా వలస వెళ్ళిన వారికి ముందస్తు సమాచారం ఇచ్చి ఒకరోజు ముందే టాం టా%శీ% వేయించి సర్వేకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఉదయం,సాయంత్రం వేళల్లో సర్వే చేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని ఆమె చెప్పారు. మద్దూరు మండల కేంద్రంలో కొందరు మహిళలు గత కొన్నేళ్ల క్రితం నుంచి తాము ఇక్కడే అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నామని,తమకు ఇళ్లు కట్టుకోడానికి సొంత జాగాలు కూడా లేవని కలెక్టర్ కు విన్నవించగా స్పందించిన కలెక్టర్ స్థలాలు లేని వాళ్ళ కోసం పక్కా ఇండ్లు నిర్మించే విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలిపారు.అనంతరం మండలంలోని పెదిరిపాడ్ గ్రామంలో జరుగుతున్న సర్వేను కూడా కలెక్టర్ పరిశీలించారు.సర్వర్ సమస్య ఉందని, సర్వే నెమ్మదిగా సాగుతోందని అక్కడి సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. రోజూ సర్వర్ సమస్య ఉండదని, ఉదయం,సాయంత్రం పూటలలో సర్వే చేస్తే అన్నింటికీ వెసులు బాటు అవుతుందని ఆమె సూచించారు.

సర్వే యాప్ లో సమగ్ర వివరాలను నమోదు చేస్తున్నారా ?. అని అడిగిన కలెక్టర్ గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయి ఉంటే తప్పనిసరిగా యాప్ లో ఎంట్రీ చేయాలని ఆదేశించారు.కార్యక్రమంలో మద్దూరు తహసిల్దార్ మహేష్ గౌడ్,ఎంపీడీఓ నరసింహ రెడ్డి, రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలను పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవు

### -ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల

### -బాలకార్మికుల,బాల్యవివాహాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):**

నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలతో పాటు బస్టాండ్ ఆవరణలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల కార్మికుల, బాల్యవివాహాలపై మాస్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రైన్ కలెక్టర్ గరీమా నూరుల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న లేదా చిన్నతనంలోనే బాల్యవివాహం చేయాలని ప్రయత్నించిన లేదా మానసికంగా హింసించిన అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. అదేవిధంగా ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న మఖ్తల్ ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి బస్టాండ్ ఆవరణలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ చిన్నపిల్లలను వేధించడంతోపాటు వారికి చిన్నతనంలోనే పెళ్లిళ్లు చేయాలని ఆలోచన చేసిన లేదా చేయాలని చూసినా అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని పిల్లల్ని పనిలో పెట్టుకోవడం చిన్న తనంలోనే పెళ్లిళ్లు చేయడం చట్టరీత్యా నేరమని చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైలేన్ కోఆర్డినేటర్ నర్సింలు, లీగల్ అడ్వకేట్ కవిత, కౌన్సిలర్ విజయ్,ఓ ఆర్ డబ్ల్యు సుజాత,మరియు ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ప్రభుత్వ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్18బీ:**

నారాయణపేట జిల్లా కేంద్ర%శీ% శివారులోని పలు ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ బుధవారం పరిశీలించారు. నారాయణపేట కొండారెడ్డి పల్లి చెరువు మార్గంలోని 104 సర్వే నంబర్ లో గల దాదాపు





20 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేంద్రీయ విద్యాలయం నిర్మాణం కోసం పరిశీలించారు. అలాగే సింగారం వద్ద నూతన కలెక్టరేట్ వెనక వైపున గల 31 సర్వే నంబర్ లోని ప్రభుత్వ స్థలాన్ని జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం కోసం పరిశీలించారు. ఆయా స్థలాలకు సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మొగులప్ప, ఆర్డీవో రామచంద్రనాయక్, అడిషనల్ డిఆర్డిఓ అంజయ్య, తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతులకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేస్తుంది

**నాగర్ కర్నూల్ డిసెంబర్ 19 (ప్రజా జ్యోతి ప్రతినిధి)**

లగచర్ల రైతులకు అన్ని విధాలా రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయడానికి కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి అన్నారు. బుధవారం తిమ్మాజీపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు కౌంటర్ ఇస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఏకా కాలంలో ఒక్క లక్ష రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి





రైతులకు మోసం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ కి చెల్లిందని రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులకు హితవు పలికారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెడుతున్న పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పైన ఓర్వలేకనే బీఆర్ఎస్ పార్టీ నాయకులు రైతులకు రాష్ట్ర ప్రజలకు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కే దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రజలకు రెండు వందల ఉచిత విద్యుత్ అందిస్తున్న అదేవిధంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఐదు వందల రూపాయలకే అందిస్తున్న గ్యాస్ సిలిండర్ అదేవిధంగా పేదలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా పది లక్షల రూపాయలకు పెంచడం జరిగిందన్నారు. స్థానిక ఎన్నికల దృష్టిలో పెట్టుకొని బీఆర్ఎస్ పార్టీ ఉనికి పోతుందనే భయం చుట్టుకుందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలే గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కేవలం ఏడాదిలోనే నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ దానం బాలరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఉస్మాన్, లక్ష్మీనారాయణ, మాధవులు,వెంకట్ రాములు,చిలుక ఎల్లారెడ్డి, మహమ్మద్ జమీరుద్దీన్, నాగసాయిలు,మహవీర్, మాసయ్య, ఆవంచ శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెదిరిపాడ్ కస్తూర్బా పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్,మండల అధికారులు

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్18:**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం పెదిరి పాడ్



కస్తూర్బా గాంధీ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలను తనిఖీ చేసేందుకు ఇప్పటివరకు ఎవరెవరు వచ్చారని అడగగా రెవిన్యూ అదనపు కలెక్టర్, ట్రైనీ కలెక్టర్, సివిల్ సప్లై అధికారి తో పాటు తహసిల్దార్ కూడా పాఠశాలకు వచ్చి వెళ్లారని ఎస్. ఓ.కలెక్టర్ కు తెలిపారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు.బుధవారం మెనూ ప్రకారం ఏమేమి వంట చేశారని ఏజెన్సీ నిర్వాహకులను ప్రశ్నించారు. బుధవారం బెండకాయ కర్రీ కి బదులుగా టమాటా కర్రీ చేయడాన్ని కలెక్టర్ తప్పు పట్టారు.ఖచ్చితంగా మెనూ ప్రకారమే నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పాఠశాల ఎస్ఓ ను ఆదేశించారు. విద్యార్థులకు భోజనం వండే బియ్యంతో పాటు కూరగాయలు, పప్పు, ఇతర వంట సామాగ్రిని పరిశీలించిన తర్వాత బాగుంటేనే వంట చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం వండిన తర్వాత పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు,మెస్ కమిటీ విద్యార్థులు ముందుగా రుచి చూసిన తర్వాతే విద్యార్థులకు వడ్డించాలన్నారు. బియ్య%శీ%లో పురుగులు ఏమైనా ఉంటున్నాయా అని వంట ఏజెన్సీ





నిర్వాహకులను ప్రశ్నించారు. పురుగులు ఏమీ లేవని,ఒకరోజు ముందే బియ్యాన్ని శుభ్రం చేసి మరుసటి రోజు వాటిని మధ్యాహ్న భోజనానికి ఉపయోగిస్తున్నామని ఏజెన్సీ సభ్యులు కలెక్టర్ కు తెలిపారు.విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ తిన్నారు.ఉపాధ్యాయులు, మెస్ కమిటీ విద్యార్థులకు రుచి చూడాలని చెప్పారు. కలెక్టర్,అధికారులు,ఉపాధ్యాయులు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. ఉదయం ఏం తిన్నారని అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం బాగుంటుందా? లేదా? అని అడిగారు. బాగుంటే బాగుందని, లేకపోతే లేదని ధైర్యంగా చెప్పాలని విద్యార్థులకు ఆమె సూచించారు. బాగా లేకపోతే మళ్లీ వండి వడ్డిస్తారని చెప్పారు. కాగా పాఠశాలలో ఆర్వో ప్లాంట్ చెడిపోవడంతో బోరు నీటినే విద్యార్థులు తాగుతున్నారని, ఆర్వో ప్లాంట్ అవసరమని,అలాగే పాఠశాలకు ప్రత్యేకంగా ఒక ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయాలని ఎస్. ఓ. కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ వెంటనే ఆర్వో ప్లాంట్ మరమ్మతు చేయించాలని, మిషన్ భగీరథ తాగునీటి పైప్ లైన్ ను పాఠశాలకు వేయించాలని, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి ట్రాన్స్ ఫార్మర్ ను కూడా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ తహసిల్దార్ మహేష్ గౌడ్ కు సూచించారు. అలాగే బోరు నీటిని ల్యాబ్ కి పంపించి పరీక్షించాలని తెలిపారు. ఆ తరవాత పాఠశాలలోని ఫిర్యాదుల పెట్టెలో విద్యార్థులు రాసి వేసిన రెండు ఫిర్యాదులను కలెక్టర్ చదివారు. కొందరు టీచర్లు తమను బేధ భావంతో చూస్తున్నారని విద్యార్థినిలు ఆ ఫిర్యాదులలో రాశారు. ఇది చదివిన కలెక్టర్ మరోసారి విద్యార్థినులతో ఇంట్రాక్ట్ అయ్యారు. చిన్న చిన్న సమస్యలను పట్టించుకోకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని,చదువుపై దృష్టి పెట్టాలని,లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదువుకోవాలని సూచించారు.టీచర్లు కూడా విద్యార్థినులందరినీ సమాన దృష్టితో చూడాలని కోరారు.

# అజంజాహి కార్మికుల భవనాన్ని కూల్చిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

* భూ కబ్జాదారులకు కాంగ్రెస్ అండగా నిలవడం అన్యాయం
* ఎంసిపిఐ(యు) ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి



**నర్సంపేట/ప్రజాజ్యోతి:** అజంజాహి మిల్లు కార్మికులు ఎంతో శ్రమకోర్చి తమ కష్టార్జితంతో కొనుగోలు చేసి భవనం నిర్మించి కాపాడుకున్న స్థలాన్ని కాజేయడానికి భవనాన్ని కూల్చివేసి తప్పుడు పత్రాలతో కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అజాంజాహి మిల్లు కార్మికులకు న్యాయం చేయాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు.ఈరోజు ఎంసీపీఐ(యు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కార్మికుల స్థలాన్ని రక్షించాలని తప్పుడు పత్రాలతో అక్రమించుకోవాలని భవనాన్ని కూల్చివేసిన వారి పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతూ స్థానిక వరంగల్ అదనపు కలెక్టర్ శ్రీమతి సంధ్యారాణికి మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ అజాంజాహి మిల్లు కార్మికులు మిల్లు నడుస్తున్న సందర్భంలో చందాలు వేసుకొని 12 గుంటల స్థలాన్ని తమ సంఘ కార్యకలాపాల కోసం కొనుగోలు చేసి పెద్ద భవనాన్ని నిర్మించుకున్నారని ఇది జగమెరిగిన సత్యమని కానీ పాలకుల నిర్లక్ష్యంతో మిల్లు మూతపడగా అట్టి స్థలంపై కన్నువేసిన భూ కబ్జాదారులు అధికార పార్టీలను మచ్చిక చేసుకుని కాచేయడానికి దొంగ చాటుగా పథకాలు రచించి తప్పుడు పత్రాలు సృష్టించి రికార్డులు తయారుచేసి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆక్రమించుకునేందుకు ప్రయత్నించగా కార్మికులు కార్మిక సంఘాలు ప్రజా సంఘాలు పోరాడితే వారికి అండగా అప్పటి కాంగ్రెస్ నాయకులు అండగా నిలిచారని దాంతో అది ఆగిపోయిందని కార్మికులు మా భూమి మాకు దక్కుతుందని ఆశపడితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ నాయకులు కబ్జాదారులకు అండగా నిలిచి రాత్రికి రాత్రే కార్మికులు నిర్మించుకున్న భవనాన్ని కూల్చివేయడం అన్యాయం అన్నారు. ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి అజాం జాయి మిల్లు మూతపడిన కార్మికులు మాత్రం భవనాన్ని అంటిపెట్టుకొని నిత్యం సమావేశాలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అలాంటి కార్మికుల కష్టార్జితమైన భవనాన్ని స్థలాన్ని ఇంత నిర్ధాక్షిణ్యంగా చట్టాన్ని ఉల్లంఘించి కూల్చివేయడం అప్రజాస్వామికమన్నారు.అధికార యంత్రాంగం తక్షణమే కలగజేసుకొని పూర్వపరాలు పరిశీలించి అట్టి కార్మిక భవనాన్ని కూల్చివేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి స్థలాన్ని కార్మికులకు చెందే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే రాజకీయాలకతీతంగా కార్మికులు అండగా నిలిచి ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గోనె కుమారస్వామి మంద రవి జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్ జిల్లా నాయకులు ఐతమ్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుడిని పరామర్శించిన గౌడ సంఘం నాయకులు



**వర్ధన్నపేట డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన కల్లుగీత వృత్తిదారుడు ముత్యం ఏకాంబ్రం గౌడ్ బుధవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి కిందపడినాడు. ఈ ప్రమాదంలో తన రెండు చేతులు పూర్తిగా విరిగి తీవ్ర గాయాలు అయినాయి అని తెలంగాణ గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గట్టు నరేష్ గౌడ్ ఒక ప్రకటనలు తెలిపాడు. దీనికి పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలి అని బాధితుడికి భార్య మరియు చదువుకునే ఇద్దరు పిల్లలు ఉన్నారని వారికి ప్రభుత్వమే అండగా ఉండాలని కోరాడు. అంతేకాకుండా తన వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని ఇది ప్రభుత్వ వైఫల్యమని దుయ్యబట్టాడు . కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ లో ప్రభుత్వం ఏర్పాటు కాగానే గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తామని చెప్పి అధికారం వచ్చి సంవత్సరం గడిచిన ఇచ్చిన హామీలు ఒక శాతం కూడా అమలు చేయలేదు అని ధ్వజమెత్తారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గీత కార్మికుల పైన దాడులు మానుకొని గీత కార్మికుల రక్షణకై నడుంబించాలని కలుగీత కార్పొరేషన్ తక్షణమే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాధితుడికి రెండు చేతులు విరిగి నరాలు తెగినందున ఆరోగ్యశ్రీ వర్తించడం లేదు కావున తన వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించి 10 లక్షల రూపాయల నష్టపరిహారాన్ని చెల్లించాలని ఇప్పటికైనా గీత కార్మికుల రక్షణ కవచాలు పూర్తిస్థాయిలో అందించాలని లేనియెడల తెలంగాణ గౌడ యువజన సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ ఆఫీసుల ముంగట ఆందోళనలు చేపడుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గతంలో ఎక్సైజ్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మరియు కల్లుగీత ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్ రాష్ట్రంలో ఏ గీత కార్మికుడు అయిన ప్రమాదవశాత్తు చెట్టు పై నుండి పడితే 24 గంటల్లో తక్షణ సహాయం 25వేల రూపాయలు అందించడమే కాకుండా వారికి ప్రభుత్వం రావలసిన నష్టపరిహారాన్ని కూడా రెండు నెలలలో అందించేవారు అని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన దగ్గర నుండి ప్రమాదవశాత్తు గాయపడిన & మరణించిన గీత కార్మికులకు అందవలసిన తక్షణ నష్టపరిహారం ఇవ్వడం లేదని తెలిపారు.

రాష్ట్రంలో రోజుకు పదుల సంఖ్యలో గీతా కార్మికులు ప్రమాదానికి గు రి అవుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తక్ష ణమే ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేసి గీత కార్పొరేషన్ ను ఏర్పాటు చేయకుంటే రాబోయే స్థానిక ఎన్నికలలో గౌడ జాతి మోకు దెబ్బ రుచి చూపిస్తామని హెచ్చరించారు. గీత కార్మికుని పరామర్శించిన వారిలో గౌడ సంఘం నాయకు లు చెంగల ఏకాంబరం గౌడ్ సాగర్ గౌడ్ మరియు జిల్లా గౌడ సంఘం నాయకులు పరామర్శించారు.

## 17వ డివిజన్లో ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే



**వరంగల్ సిటీ, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీల పథకాలలో భాగంగా అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పిల్లలు నిర్మించాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు పసునూరి శ్రవణ్ అన్నారు. ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటి సౌభాగ్యం అనే రీతిలో సిఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో నిరుపేదలను గుర్తించి, ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా చేసుకొని పనిచేస్తున్నట్లు తెలిపారు. బుధవారం పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్, 17వ డివిజన్ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలోని జాన్ పాక ఆదర్శ నగర్ లో ఇంటింటి సర్వే చేపట్టి అర్హులైన ఇల్లు లేని లబ్ధిదారులను గుర్తించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్ కృష్ణ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఏల్లాపురం భరత్, పసునూరి శ్రవణ్ కుమార్, పోచన శ్రీలత శ్రీనివాస్, ఆకారపు రమ రవీందర్, డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు ఎండీ జానీ, వడ్డే కోటేశ్వర్, తాటికాయ కృష్ణంరాజు, గ్రామ పార్టీ అధ్యక్షులు రావుల యాదగిరి, ఉప అధ్యక్షులు సలీమ్, షేక్ దస్తగిరి, స్తంభంపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కమలాకర్, వసంతాపూర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండెకారి రవి, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి సింగరపు రాజేష్, మనుపటి రవి, పెండియాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిపిస్పీ దీక్షకు ఏఎన్ఎస్ సంపూర్ణ మద్దతు



**వెంకటాపురం,డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం జీపీస్పీ ఆధ్వర్యంలో పూనెం. సాయి చేపట్టిన రిలే నిరాహార దీక్షకు ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స.నర్సింహా మూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.బుధవారం దండ వేసి మూడో రోజు దీక్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..షెడ్యూల్డ్ చట్టాల పైన ఉక్కు పాదం మోపుతూ ఆదివాసీల భూమి హక్కును కాలరాస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై కీలకమైన వ్యాఖ్యలు చేశారు. బుధవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బిల్లు గిరిజనుల అస్థిత్వాన్ని బొంద పెట్టే విధంగా ఉందని అన్నారు. 2020లో కేసీఆర్ తెచ్చిన భూ చట్టాన్ని షెడ్యూల్డ్ ఏరియాలో యదా తదంగా కొనసాగిస్తూ ఉన్నారని ధ్వజం ఎత్తారు. ఆనాడు ఎల్.టి.ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి గిరిజనేతరులకు ఇచ్చిన భూమి హక్కులకు కొనసాగింపుగా రైట్స్ ఆఫ్ రికార్డ్స్ చట్టం ఉందన్నారు.నూతన భూ చట్టంలో గ్రామ కంఠ భూములకు,అక్రమంగా గిరిజనేతరుల సాగులో భూములకు హక్కులు షెడ్యూల్ ఏరియాలో కల్పించడం అంటే గిరిజనులను నయవంచన చేయడమేనని అన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్.ఓ.ఆర్ చట్టం బిల్లును తక్షణమే ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు.కొమరం భీమ్ కాలని ఆదివాసీలు సాగు చేసుకుంటున్న భూమి పైన కుట్ర చేసి ఆడవాళ్ళ పైన అత్యంత పాశవికంగా దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివాసీ మహిళల పైన దాడి చేస్తే ఏ ఒక్క రాజకీయ పార్టీ అండగా నిలవలేదన్నారు.వలస గిరిజనేతరులకు పదవులు ఇచ్చే రాజకీయ నాయకులు ఆదివాసీలను వలస వాదులు అనడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఆదివాసీలు ఈ దేశంలో ఎక్కడున్నా ఆదివాసీలే అన్నారు. సాగులో ఉన్న భూములను గుంజుకొని పల్లెప్రకృతి వనాన్ని ఏర్పాటు చేయడంలో గిరిజనేతరుల కుట్ర ఉందన్నారు. పూనెం. సాయి చేస్తున్న దీక్షను భగ్నం చేయాలని చూస్తే ఉపేక్షించేది లేదన్నారు. కొమరం భీమ్ ఆదివాసీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదని తహసీల్దార్ స్పందించి ఆదివాసీలకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్,రవి,ఆదివాసి ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా గుర్రపు బాలరాజు ప్రమాణ స్వీకారం



**బచ్చన్నపేట డిసెంబర్ 18(ప్రజాజ్యోతి):** పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శిగా జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన గుర్రపు బాలరాజు నియమితులయ్యారు. బుధవారం హైదరాబాద్ లోని హరిహర కళాభవన్లో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సమావేశము,పదవి ప్రమాణ స్వీకారోత్సవ సమావేశము ఏర్పాటు చేసారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి సంఘానికి కార్యదర్శిగా గుర్రపు బాలరాజు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు ఇచ్చినందుకు తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. చేనేత కార్మికులు పద్మశాలి కులస్తులందరికీ సామాజిక ఆర్థిక అసమానతలు లేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నిటిని వారందరికీ అందేలా చేస్తామని ప్రభుత్వం ద్వారా ఎలాంటి సంక్షేమ పథకాలైన కులంలో వారికి చేనేత వృత్తిపైన ఆధారపడిన వారందరికీ అన్ని రకాల సంక్షేమ పథకాలను ఎల్లవేళలా చేర చేరవేర్చుటకు కృషి చేస్తానన్నారు. కార్మికులందరికీ పిల్లలందరికీ ఉన్నత విద్యలను అభ్యసించేదానిలో సంక్షేమ పథకాలు అందించడానికి ముందుంటానని అన్నారు. వృత్తిదారులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని రాష్ట్ర పద్మశాలి సంఘం నాపైన ఉన్నటువంటి నమ్మకాన్ని మమ్ము చేయకుండా నా వంతు సహకారాలు అందిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాపేల్లి వెంకటేశ్వర్లు,మచ్చ నరేందర్, గణపురం వెంకటేష్, మచ్చ నగేష్, వేముల మురళి, బేతి కృష్ణమూర్తి, మంగళపల్లి కృష్ణమూర్తి, వల్లాల శ్రీనివాస్,కుడికాల లక్ష్మణ్, గడ్డం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో గొల్లకురుమల సమస్యలపై చర్చించాలి

### జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి బొల్లం అశోక్



**తొర్రూరు, డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి )** ప్రస్తుతం జరిగే శీతకాల అసెంబ్లీ సమావేశాల్లో గొల్లకురుమల సమస్యల గురించి చర్చించాలని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కంటాయపాలెం గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు కొండ వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ముద్రించిన కరపత్రాలను గొల్లకురుమ నాయకులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం బోల్లం అశోక్ మాట్లాడుతూ నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని, ఈ సమావేశాలలో గొల్లకురుమల సమస్యల గురించి మాట్లాడి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, ప్రభుత్వ భూములను రక్షించి గొర్రెల కాపరులకు మూగజీవాల మేత కోసం కేటాయించాలన్నారు. కుక్కల దాడిలో, ఇతర కారణాలతో చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా గొర్రెల కాపరికి నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలని తదితర డిమాండ్ల సాధనకై నేడు ఇందిరాపార్క్ ముందు నిర్వహించే ధర్నాకు గొల్ల కురుమలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం నాయకులు ఆమడగాని యాకయ్య, కొండ బిక్షం, కొండ రాము, లక్ష్మణ్, మద్దుల యాకన్న, డేగ కుమారస్వామి, ఆమడగాని రాజ్ కుమార్, ఉప్పలయ్య, ఆమడగాని ఐలయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్మెట శ్రీనివాస్ గౌడ్



**కొడకండ్ల / జనగామ, డిసెంబర్ 18 ( ప్రజాజ్యోతి) :** గౌడ జన హక్కుల పోరాట సమితి జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నర్మెట శ్రీనివాస్ గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ లు నియామక పత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్న శ్రీనివాస్ గౌడ్ కు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు ఎలికట్టే విజయ్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల వెంకటేశ్వర్లు గౌడ్ మరియు రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని జిల్లా పరిధిలోని 12 మండలాలకు పూర్తిస్థాయి కమిటీలు వేసి గౌడ జన హక్కుల పోరాట సమితిని బలోపేతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, వివిధ మండలాల నాయకులతో పాటు కొడకండ్ల మండల అధ్యక్షుడు సోమయ్య, మండల యువజన అధ్యక్షుడు కోల నరేష్ గౌడ్ పాల్గొన్నారు.


## మెడికల్ కాలేజి ఆఫీస్ సూపరెండేంట్గా ఎండీ మొయిజ్



**నర్సంపేట/ప్రజాజ్యోతి నర్సంపేట:** వరంగల్ లోని కాకతీయ మెడికల్ కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ ఎండీ మొయిజ్ పదోన్నతి పొందారు. నర్సంపేట మెడికల్ కాలేజి ఆఫీస్ సుపరిటెండెంట్ గా పోస్టింగ్ పొందారు. ఈ నేపథ్యంలో నర్సంపేట ప్రభుత్వ వైద్యశాల ఆసుపత్రి సుపరిటెండెంట్ డాక్టర్ మోహన్ దాస్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. టిఎన్జీవో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, మోయిజ్ లు మోహన్ దాస్ కి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా గతంలో కాకతీయ మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ గా పని చేసిన డాక్టర్ మోహన్ దాస్ మాట్లాడుతూ మొయిజ్ సేవలు మరువలేనివన్నారు. నిబద్ధతతో పనిచేసిన వ్యక్తిఅని, పదోన్నతి పొందిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఆడేపు సంపత్

**టేకుమట్లడిసెంబర్18 ప్రజాజ్యోతిన్యూస్** టేకుమట్లమండలంలో నిగర్మిళ్లపల్లి గ్రామానికి చెందినసింగిరెడ్డిరజిత రాజేశ్వర్ రెడ్డికుమార్తె అంజలిరెడ్డివివాహము శ్రీనివాస్ రెడ్డి,నూతన వధూవరులను ఆశీర్వదించి చిరుకానుకఅందించినకాంగ్రెస్ పార్టీ చేనేతవిభాగంజిల్లా అధ్యక్షులు ఆడేపుసంపత్. ఈకార్యక్రమంలో మాజీసర్పంచ్ సోర్పక సదానందం, నల్లబెల్లి మొండయ్య,గ్రామ యువజనకాంగ్రెస్ అధ్యక్షులుయల్ల నరేష్, తదితరులుపాల్గొన్నారు.






## జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన మరిపెడ హై స్కూల్ విద్యార్థిని

**మరిపెడ,డిసెంబర్18(ప్రజాజ్యోతి)** మరిపెడ మున్సిపాలిటీ లోని మరిపెడ ఉన్నత పాఠశాల విద్యార్థిని సోనియా మహబూబాబాద్ జిల్లాలోని సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల లో జరిగిన జీవశాస్త్ర ప్రతిభ పరీక్షలో ద్వితీయ స్థానం పొంది, తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపికైనది. కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఏ.రవీందర్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రము మరియు మొమెంటో స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బయగాని రామ్మోహన్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థి సోనియాను మరియు గైడ్ టీచర్స్ శౌరి,జహెదాబేగం ను అభినందించారు.రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలో కూడా విజయం సాధించాలని విద్యార్థినిని ఆశీర్వదించారు.ఈ సమా వేశంలో ఉపాధ్యాయులు జనార్ధనా చారి,దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న,ప్రకాష్,లెనిన్,రమేష్ రెడ్డి, ప్రసాదరావు,సురేష్,బాబురావు, సారయ్య,అనిత,మంజుశ్రీ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలు అడిగి తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



**వర్ధన్నపేట డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి ):** వర్ధన్నపేట మండలంలోని, కక్రియాల గ్రామములో గ్రామ పంచాయితీ సెక్రటరీ బూస్సా శ్రీనివాస్ ఇందిరమ్మ ఇండ్ల ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న క్రమములో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పాల్గొని పంచాయతీ కార్యదర్శి ని, సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఇంటింటి సర్వే కోసం వస్తున్న అధికారులకు ప్రజలు తమ వివరాలు చెప్పాలని విజ్ఞప్తి చేశారు...

## కలెక్టర్ ఆదేశాలు ... రెవెన్యూ అధికారులా పర్యవేక్షణ...

### ప్రజాజ్యోతి ఎఫెక్ట్






**నర్సంపేట/ప్రజాజ్యోతి** ప్రభుత్వ భూముకి ఎసరు బడా బాబులకు కాసులు అనే కథనానికి స్పందించిన కలెక్టర్ డా,సత్యశారదా దేవి, పర్యవేక్షించాలని రెవిన్యూ అధికారులను ఆదేశాలు జారీ చేసింది. కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు సంబంధిత అసైన్ భూమిని పరిశీలించి అసైన్డ్ భూమిలో దారి తీసిన వారిపై తగు చర్యలు తీసుకుంటా మని అధికారులు తెలియజేశారు. ప్ర భుత్వ భూమిని ఎవరికి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని తాసిల్దారి తెలియజేశారు.

## ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల పథకం సర్వే

**మహాముత్తారం,డిసెంబర్ 18. ప్రజాజ్యోతి** తెలంగాణలో ఇండ్లు లేని పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇండ్ల పథకం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న సంగతి తెలిసిందే.ఈ పథకం లబ్ధిదారుల ఎంపిక కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ను సైతం తీసుకొచ్చింది.మండలంలో దరఖాస్తుదారుల ఇళ్లకు వెళ్లి యాప్లో అధికారులు వివరాలు నమోదు చేస్తున్నారు.బుధవారం మండల కేంద్రములోని పుట్టల వెంకయ్య ఇంటికి వెళ్లి అధికారులు వివరాలు నమోదు చేశారు.నిరుపేద కుటుంబమైన మాకు ఇల్లు ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని వెంకయ్య వేడుకుంటున్నాడు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పాల్గొన్న కమిటీ సభ్యులు



బిక్కనూర్ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) బిక్కనూరు మండలం లోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వడ్ల శ్రీనివాస్, పుట్ట బాలు, నటలింగం, ఎల్లం రెడ్డి బుడ్డ శ్రీనివాస్, పెద్ద మల్లారెడ్డి గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, పిల్లి సంతోష్ పాల్గొన్నారు

# బ్యాంక్ ఖాతాదారులు సహకరించాలి



భిక్కనూర్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి భారత ప్రభుత్వం ఆర్థిక సేవల విభాగం వారి ఉత్తర్వుల మేరకు రాష్ట్రంలోని శాఖలు తెలంగాణ గ్రామీణ బ్యాంకులో విలీనం అవుతున్న సందర్భంగా 28- 12- 2024 నుండి 31- 12- 2024 వరకు సేవలు అందుబాటులో ఉండవనీ పెద్ద మల్లారెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖాతాదారులు ఆన్లైన్ బ్యాంకింగ్ సేవలు ఏటీఎం మొబైల్ బ్యాంకింగ్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు నిలిచిపోనున్నాయి. కాబట్టి మీ అసౌకర్యానికి చింతిస్తున్నామన్నారు. బ్యాంక్ సేవలు తిరిగి 1-1-2025 నుండి అందుబాటులోకి రానున్నాయి. ఖాతాదారులందరూ వారి యొక్క ఆర్థిక లావాదేవీలను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరు అర్థం చేసుకొని సహకరించాలని కోరారు.

# బీఆర్ఎస్‌కు బాయ్ ... హస్తంకు హాయ్ ...

* స్థానిక ఎన్నికల సమీపంలో బీఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్
* కాంగ్రెస్‌లో చేరిన భీమ్ గల్ బీఆర్ఎస్ యువ నాయకులు




భీమ్ గల్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న సమయం లో భీమ్ గల్ లో బీఆర్ఎస్ పార్టీ కి పార్టీ యువనాయకులు బిగ్ షాక్ ఇచ్చారు.భీమ్ గల్ పట్టణ బీఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు నీలం. రవి యువ నాయకులు కర్నె. నరేష్ .భాయి. రాజు సీహెచ్. రాకేష్ బిట్టు. వీరి తో పాటు సురేష్ ,మహేష్,మజ్జు మరి కొందరు యువనాయకులు బుధవారం బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ముత్యాల సునీల్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ వీరిని కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నీలం రవి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలు మెచ్చిన పాలన ప్రజల ఆకాంక్ష మేరకు పరిపాలన జరుగుతుందని, బాల్కొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ మనసున్న నాయకుడిగా పేరు సంపాదించారని ఆయన నాయకత్వంలో పని చేయడానికి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్టు తెలిపారు. భవిష్యత్తులో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోదిరె స్వామి, టౌన్ అధ్యక్షుడు నర్సయ్య,కన్నె సురేందర్,మల్లెల లక్ష్మణ్, అనంతరావ్, విక్రమ్, సాయి బాబా,పల్లె శేఖర్, కోరాడి లింబాద్రి, పొల్సాని రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

భిక్కనూర్ డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి) భిక్కనూర్ బి,ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దమ్మాయి సంజీవ్ రెడ్డికి హార్ట్ సర్జరీ అయినా విషయం తెలుసుకొని మాజి ఎమ్మెల్యే గంపగోవర్ధన్ పరామర్శించారు. అలాగె భిక్నూర్ మాజి సర్పంచ్ తాటి పాముల నాగభూషణం గౌడ్ ని పరామర్శించి వారి యోగ క్షేమాలు కుటుంబం సభ్యుల ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల బి ఆర్ స్ నాయకులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీలు తెరవకపోతే వందలాది ట్రాక్టర్లతో రైతు ఉద్యమం చేపడతాం




న్యూ డెమోక్రసి జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య డిమాండ్

ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్ జిల్లాలో ఉన్న ఎన్ఎస్ఎఫ్, ఎన్సిఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీలని తెరవకపోతే భవిష్యత్తులో వందలాది ట్రాక్టర్లతో రైతు ఉద్యమం చేపడతామని సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య అన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చౌక్ లో రెండువందల మంది రైతులతో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆకుల పాపయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీగా ఇచ్చిన జిల్లాకు చెందిన రెండు షుగర్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో గల రెండు చక్కర ఫ్యాక్టరీలను తెరిపిస్తామని,దాని కొరకు సబ్ కమిటీ వేసి కాలాయపన చేస్తూ ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. బోధన్ లో ఉన్న నిజాం షుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే సాధీనం చేసుకొని వెంటనే ప్రారంభించాలని, షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో ఉన్న రైతులకి చెరుకు పంట వేయడానికి అవసరమైన అడ్వాన్సులు, బోనస్ లు ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా నిజాంబాద్ నగరానికి సమీపంలో సారంగాపూర్ లో ఉన్న సహకార చక్కెర పరిశ్రమను బెల్లం పరిశ్రమగా మార్చి వెంటనే ప్రారంభించాలని, రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలను చేపడుతున్నారని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తెచ్చిన మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమానికి ఇచ్చిన లిఖితపూర్వక హామీని విస్మరించిందని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో రైతు నాయకులు ఎఫ్ పి ఓ చైర్మన్ మచ్చర్ల నాగయ్య,అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి,ఉపాధ్యక్షులు బి.సాయిలు,పర్వయ్య,అగ్గు ఎర్రన్న, దేవన్న, టి.కృష్ణ గౌడ్ డి.బన్సీ, మార్క్స్, బాబురావు, శ్రీనివాస్ రెడ్డి ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుల అరుణ,సుప్రియ వేల్పూర్ లక్ష్మి,ఐ ఎఫ్ టి యు నాయకులు సూర్య శివాజీ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలి

*దక్కన్ సర్కార్ పోస్టర్ ను ఆవిష్కరించిన లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ




ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ అన్నారు. బుధవారం కళా ఆర్ట్స్ బ్యానర్ లో కథ, స్క్రీన్ ప్లే, దర్శకత్వం వహించిన నిజామాబాద్ జిల్లాకు చెందిన కళా శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న చిత్రం దక్కన్ సర్కార్ పోస్టర్ ని లోక్ సత్తా వ్యవస్థాపక అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా సోమాజిగూడ లోని ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. జయప్రకాశ్ నారాయణ మాట్లాడుతూ.. సినిమా అనేది సమాజానికి ఉపయోగపడేలా ఉండాలని, ఎన్ని కోట్లు పెట్టి తీసామనేది ముఖ్యం కాదని అన్నారు. హీరోలు ఉంటేనే సినిమా కాదు, సినిమా అనేది ఎప్పుడు సామాజిక కోణాన్ని ప్రజలకు ఉపయోగపడేలాగా ఉండాలని అన్నారు.ఈ సినిమా టీజర్ చూస్తుంటే నాకు అలానే అనిపిస్తుందని అన్నారు. ఈ సినిమా ను నిర్మించిన కళ శ్రీనివాస్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.ఎన్నో కోట్లు పెట్టి సినిమాలు తీయడం కాదని, కోట్లు లేకున్నా కంటెంట్ ఉంటే అది ప్రజలకు కనెక్ట్ అవుతుందని ఇందుకు దక్కన్ సర్కార్ సినిమా ని చెప్పవచ్చని అన్నారు. ఈ సందర్భంగా నిర్మాత,దర్శకుడు కళా శ్రీనివాస్ ని యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ప్రముఖ సంగీత దర్శకుడు మల్లిక్ ఏం వి కే, కళా శ్రీనివాస్ ఈ చిత్ర హీరో చాణక్య, సామాజికవేత్త రంగనాయకుల సంతోష్ బాబు పాల్గొన్నారు.

# గోల్డెన్ జూబ్లీ కళాశాలను ఆకస్మిక తనిఖీ డిఐఈవో



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: జిల్లా కేంద్రంలోని గోల్డెన్ జూబ్లీ ప్రైవేటు జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ బుధవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల లోని తరగతి గదులను,పరిసరాలను పరిశీలించారు. తరగతి గదులు శుభ్రంగా ఉంచాలని,ఆవరణ లో చెత్త,చెదారం తొలగించాలని యాజమాన్యం ను ఆదేశించారు. కళాశాల కార్యాలయం సిబ్బంది,కళాశాల యాజమాన్యంతో ఇంటర్ విద్య అధికారి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్ బోర్డు నిబంధనల మేరకు కార్యాలయ ఫైల్ లు,రిజిస్టర్లన్నీ కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎలాంటి తప్పిదాలు దొర్లకుండ విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకునీ పని చేయాలన్నారు. అవసరమైన సూచనలు,సలహాలు తీసుకుని జాగ్రత్తగా ప్రతి అంశాన్ని క్రోడీకరించాలని అన్నారు. విద్యార్థుల డేటాను సరిచేసుకునేందుకు సబ్జెక్టులు మార్చుకునేందుకు,ఫోటో సంతకము తప్పిదం దొర్లితే సరిదిద్దుకోవడానికి ఇంటర్ బోర్డు మరో అవకాశం ఇచ్చిందని క్షుణ్ణంగా పరిశీలించి డేటాను కంప్యూటర్లలో నిక్షిప్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు నిబంధనలను అతిక్రమించిన ఏ కళాశాలపై అయిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ అన్నారు. కళాశాల ఆవరణ తో పాటు, తరగతి గదులను,ప్రయోగశాలలను,కనీసం అవసరాల కల్పనపై పర్యవేక్షణ చేశారు. నియమ నిబంధనల ప్రకారం ఫైళ్ళ నిర్వహణ,పాలనాపరమైన అనుమతులు,పరీక్ష ఫీజుల వసూలు,ఇతర అన్ని రిజిస్టర్ లను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్, సిబ్బంది, అధ్యాపకులు హాజరయ్యారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ సూచించిన మేరకు ప్రణాళిక బద్దంగా బోధన నిర్వహణ జరగాలని ఆదేశించారు.

# అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి, చంద్రశేఖర్




కామారెడ్డి బ్యూరో, డిసెంబర్ 18( ప్రజా జ్యోతి): మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్లో ఉన్న గౌరవేతనం గుడ్ల బిల్లు వెంటనే విడుదల చేయాలని ఎన్నికలు హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 10000 రూపాయలు ఇవ్వాలని రా ష్ట్ర వ్యాప్తంగా మధ్యనబోజ న కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మేనో పెండింగ్లో ఉన్నాయి నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారు అప్పుల పాలవుతున్నారు తెచ్చిన అప్పులు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు గతంలో చేసిన వాటికి బిల్లు రాలేదు పైగా రాగి జావా పోయారని బిల్లు రాకపోయినా పిల్లలకు వండి పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు వెంటనే బిల్లు విడుదల చేయాలనీ ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి పెరిగిన ధరలకు అనుకూలంగా కొన్ని జిల్లాల్లో మండలం లో మాత్రం ఇస్తున్నారు అది కూడా సక్రమంగా ఇవ్వడం లేదు కొన్ని జిల్లాలలో అమలు జరగడం లేదు ధరలు ఆకాశం ఆకాశాన్ని అంటుతున్నాయి పెరుగుదలను పిల్లలకు ఇచ్చే మెనూ చార్జర్ పెంచడం లేదు నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయి కార్మికులకు ఇచ్చే జీతమే తక్కువ అది కూడా రాకపోవడంతో కార్మికులు కేటాయించిన బడ్జెట్ పాత మీనాకే సరిపోవడం లేదు మినియో చార్జీలు పెంచాలని కార్మికుల పెన్నిధితారు వెంటనే విడుదల చేసి కార్మిక కార్మికుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలి పెండింగ్లో ఉన్న గుడ్ల బిల్లు వెంటనే చెల్లించాలి లేనియెడల 19. 20 డిసెంబర్ రెండు రోజుల నిరాహారదీక్ష చేస్తామని పెరిగిన ధరలకు అనుగుణ పిల్లలకు ఇచ్చే మినిచార్లు పెంచాలి పెండింగ్ బిల్లు వెంటనే విడుదల చేయాలి ఎన్నికలు వచ్చినాయి ప్రకారం 10,000 వేదన అమలు చేయాలి అవసరమైన గ్యాస్ను సరిపడా చేయాలి గుర్తింపు కార్డులను ప్రభుత్వమే ఇవ్వాలి యూనిఫాం సామాజిక భద్రత కల్పించాలి మధ్యాహ్న భోజన కార్మికులకు అక్షయపాత్రులకు సంస్థలు ఇవ్వద్దు సౌకర్యం కల్పించాలి ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలి పబ్లిక్ ఫైనాన్స్ మేనేజ్మెంట్ సిస్టం( పి ఎస్ ఎం ఎస్) ద్వారా బిల్లు జీతాలు చెల్లించాలి లేనిపక్షంలో ఈ ప్రభుత్వంపై పోరాటం చేయవలసిన అవసరం ఉంటుందని వారు హెచ్చరించారు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనర్సు మధ్యాహ్న భోజన జిల్లా నాయకులు కృష్ణ గౌడ్ వెంకటేష్ మధ్యాహ్న భోజన యూనియన్ నాయకులు సర్వసతి సోమలింగ సరస్వతి వనజ దుర్గయ్య రాజమణి ప్రభ శ్రీనివాస్ భాస్కర్ షబ్బీర్ రామచంద్రం కాశిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో పోలీస్ స్టేషన్‌లో యువకుడు ఆత్మహత్యాయత్నం

* ద్విచక్ర వాహనం ఇవ్వాలని పోలీస్ స్టేషన్ లో చెట్టుపైనుంచి దూకిన వ్యక్తి
* చాకచక్యంగా వ్యవహరించి పోలీసులు నెట్టు వేయడంతో వ్యక్తికి తప్పిన ప్రాణాపాయం
* హుటాహుటిన పోలీస్ వాహనంలో జిల్లా ప్రభుత్వ హాస్పత్రికి తరలించిన పోలీసులు





తాడ్వాయి డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీసులు పట్టుకున్న ద్విచక్ర వాహనం ఇవ్వాలంటూ పోలీస్ స్టేషన్లో ఆవరణలో ఓ యువకుడు చెట్టు పైకి ఎక్కి దూకిన ఘటన కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండల కేంద్రంలోని సంచలనం సృష్టించింది.వివరాల్లోకి వెళితే...మండల కేంద్రంలోని పోలీసులు బుధవారం వాహనాలను తనిఖీ చెయ్యడంతో.ఈక్రమంలో మండల కేంద్రనికి చెందిన కిసరి గంగాధర్ అనే యువకుడి అయన బంధువు కలిసి మద్యం సేవించి బైక్‌పై వెళుతుండగా పోలీసులు ఆపి బ్రీత్ అనలైజర్‌తో చెక్ చేశారు. దీంతో మద్యం సేవించాడని నిర్ధారించిన పోలీసులు ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించారు.మద్యం సేవించానని ఒప్పుకున్న ఆ వ్యక్తి ద్విచక్ర వాహనం ఇవ్వాలని పోలీసులను అడగడంతో పాటు పోలీస్ స్టేషన్ లోని ఓ చెట్టు పైకి ఎక్కి అర్ధ గంటసేపు వీరంగం సృష్టించారు.అటువైపుగా వెళ్తున్న స్థానికులు పోలీసులు చూసి నీ ద్విచక్ర వాహనం ఇపిస్తామని నచ్చజెప్పిన వినకపోగా చెట్టుపై నుంచి దుకడంతో పోలీసులు చక్కచక్యంగా నెట్టు వేసి ప్రాణాపాయ స్థితి నుంచి తప్పించారు. దీంతో హుటాహుటిన పోలీసులు వారి పోలీస్ వాహనంలో ఆ వ్యక్తిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మెరుగైనా వైద్యం కొరకు వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ లో నిమ్స్ అస్పత్రి కి తరలించినట్లు స్థానికులు తెలిపారు

# రాష్ట్ర ఒలింపిక్ సంఘం అధ్యక్షులను సన్మానించిన జిల్లా ఒలింపిక్ సంఘం సభ్యులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నూతనంగా ఎంపికయినా రాష్ట్ర ఒలింపిక్ సంఘము అధ్యక్షులు జితేంధర్ రెడ్డి, కార్యదర్శులు మల్లా రెడ్డి, కోశాధికారి సతీష్ గౌడ్ లను నిజామాబాద్ జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈగ సంజీవరెడ్డి పుష్పగుచ్చం, శాలువా తో సన్మానించారు. బుధవారం హైదరాబాద్ లోని లాల్ బహుదూర్ స్టేడియం లోని ఒలింపిక్ భవనం లో బాధ్యతలు స్వీకరిస్తుండడంతో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఒలింపిక్ అధ్యక్షులు మాట్లాడుతూ నూతన కార్యవర్గం క్రీడాలా అభివృద్ధి కీ కృషి చేయాలని, జిల్లా , నియోజక వర్గ పరిధిలో అన్ని సౌకర్యాలతో స్టేడియయాలు నిర్మించాలని,జిల్లా కేంద్రాలలో కోచ్ లను భర్తీ చేయాలని సూచించారు. జిల్లా కేంద్రం లోని కలెక్టర్ మైదానని తొందరగా నిర్మించాలని తెలిపారు. జిల్లా కేంద్రం లో క్రీడాలకు సరైన సౌకా ర్యలు లెక్కున్న అంతర్జాతీయ క్రీడాకారులు వున్నారని, మరిన్ని సౌకర్యాలు కల్పిస్తే జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయి లో రానిస్తారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ మాజీ ప్రధాన కార్యదర్శి జగదీష్ యాదవ్,తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరవింద్,జిల్లా సెపక్ తక్రా కార్యదర్శి,రాష్ట్ర ఉపాధ్యక్షులు గాధరి సంజీవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పలో మంచినీటి సమస్యను పరిష్కరించిన మున్సిపల్ అధికారులు



ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నాగారంలోని రాజీవ్ గృహకల్పలో మంచినీటి సమస్య తీవ్రతరమైందని ఐద్వా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. దీంతో స్పందించిన మున్సిపల్ అధికారులు స్పందించి బోరును రిపేరించారు. స్థానిక అధికారి ఏ ఈ సల్మాన్, ఎలక్ట్రికాల్ ఇంచార్జ్ జుబేద్ లు మంచినీటి బోరుని పరిశీలించి దానికి సంబంధించిన ఇష్టమేంట్ పై అధికారులకు పంపించి ఆర్ జి కే అపార్ట్మెంట్స్ లో ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కారించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి సుజాత మున్సిపల్ కమిషనర్ కి, ఈఈ కి, ఏఈ సల్మాన్ కి, స్థానిక ఎలక్ట్రికల్ ఇంచార్జ్ జుబేద్ సార్ కి ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. అపార్ట్ మెంట్ జనరల్ సెక్రెటరీ పవర్ కృష్ణ, కమిటీ సభ్యులు వేణు గోపాల్, బస్తీ వాసులు ధన్యవాదాలు తెలిపారు.


# ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయండి,కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి బ్యూరో డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి(): ఇందిరమ్మ ఇళ్ళ సర్వే వేగవంతం చేయాలనీ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం రామా రెడ్డి మండలం పోసాని పేట్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ సర్వే తీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇళ్ళ సర్వే కు సంబంధించిన యాప్ లో లబ్ధిదారురాలు యొక్క సమాచారం, ప్రస్తుతం ఇంట్లో నివసిస్తున్న ఫోటో, భూముల వివరాలు, కుటుంబ వివరాలు, వితంతువులు, దీవ్యాంగులు ఉంటే వారి వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ప్రతీ రోజూ 20 నుండి 30 ఇండ్ల వరకు సర్వే చేయాలని తెలిపారు. సర్వే పనులను వేగంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సువర్ణ, ఎంపీడీఓ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని,రుణాల పంపిణీ చేయాలి కలెక్టర్

కామారెడ్డి బ్యూరో ,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి): 250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని,రుణాల పంపిణీ చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్బ్యాంకు లింకేజి, శ్రీనిధి రుణాల పంపిణీ త్వరితగతిన చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ ఛాంబర్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. 250 కోట్ల రుణాలు పంపిణీ టార్గెట్ ఉందని, లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, డి. పి. ఎం. రవీందర్ పాల్గొన్నారు.



## ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటాం

-నేడు అసెంబ్లీని ముట్టడిస్తాం

-మాల సంఘం పిలుపు

తాండూర్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి :-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా ప్రకటన చేస్తుందని ఉద్దేశంతో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా 19న బుధవారం రోజున తెలంగాణ అసెంబ్లీని ముట్టడిస్తామంటూ తాండూర్ నియోజకవర్గ మాల సంఘం ప్రతినిధులు పిలుపు నిచ్చారు.



రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తే సహించేది లేదని మాల సంఘాల నాయకులు హెచ్చరించారు. ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా 19న అసెంబ్లీ ముట్టడికి తరలి రావాలంటూ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాల సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, ఎస్సీ వర్గీక రణకు వ్యతిరేకంగా లక్షల మందితో నేడు బుధవారం అసెంబ్లీ ముట్టడికి భారీ ఎత్తున తరలి వెళ్తున్నామని హెచ్చరించారు. సుప్రీంకోర్టు తీర్పును వ్యతిరేకిస్తున్నామని, అది తీర్పు కాదు.. సూచన మాత్రమేనని పేర్కొన్నారు. వర్గీకరణకు వ్యతిరేకంగా పార్ల మెంటులో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పటేల్ కిష్టయ్య, మల్లప్ప,జగదీశ్, హనుమంతు, ఎల్లప్ప, అంజిలప్ప, శ్రీనివాస్, రాములు, శేఖర్, కృష్ణ,విజయ్ కుమార్, నరేష్, కృష్ణ,కాశప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు క్రీడల్లో రాణించాలి

- క్రీడలతో నాయకత్వ నైపుణ్యాలను పెంపొందింపు
- పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, పరిగి ఎస్సై సంతోష్ కుమార్

పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

పరిగి పట్టణ కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో క్రీడోత్సవాల సందర్భంగా పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, ఎస్సై సంతోష్





కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయని, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడం తోపాటు క్రమశిక్షణను నేర్పడంలో క్రీడలు సహాయపడతాయను ఇది జీవితంలోని అన్ని రంగాలలో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. పాఠశాల విద్యార్థినిలు క్రీడల్లో బాగా రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేటు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

- 35 వాహనాలకు జరిమానా విధించిన పోలీసులు

పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

వాహనాలకు నెంబర్ ప్లేటు లేకుండా రోడ్లపై నడిపితే ఎవరిని ఉపేక్షించబోమని పరిగి సిఐ



శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణ కేంద్రంలోని కొడంగల్ చౌరస్తాలో బుధవారం నెంబర్ ప్లేటు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా 35 వాహనాలను పట్టుకుని జరిమానా విధించారు. అదేవిధంగా మైనార్లు డ్రైవ్ చేసినా, లైసెన్సు లేకుండా రోడ్లపైకి వాహనాలు వచ్చినా అక్కడికక్కడే పట్టుకుని సీజ్ చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఎవరికైనా సరే మూడు నెలల జైలు శిక్ష తప్పదని సిఐ హెచ్చరించారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐ సంతోష్ కుమార్, పోలిస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విధ్యార్థులకు షీటీం అవగాహన సదస్సు

దోమ డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :

వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి మరియు పరిగి డిఎస్పి శ్రీనివాస్ ఆదేశానుసారం బుధవారం నాడు మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో ని హైస్కూల్లో పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింలు సమక్షంలో అవగాహన కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం,1.మహిళల పై జరుగుతున్న నేరాలు,2.నిర్భయ చట్టం ఫోక్సో యాక్ట్ గురించి,3.100 డైయల్, షీటీ%శీ% నం -181,4.సీసీ కెమెరాలు,5.బాల్య వివాహాలు,6.బాలకార్మికవ్యవస్థ,7.కమ్యూనిటీ పోలిసింగ్,8.మానవ అక్రమ రవాణా,9.మద్యపాన నిషేధం,10.బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు,11.గంజాయి నిర్మూలన,డ్రగ్స్ నిషేధం,12.సైబర్ క్రైమ్స్ నెం1930 పై అవగాహన వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు మలేశ్వర్ మరియు అధ్యాపక బృందం,విద్యార్థిని విధ్యార్థులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్,షీటీం సభ్యులు మనీషా,శోభ రాణి తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు షీ టీం పనితీరుపై అవగాహన

- మహిళాల భద్రతే షీ టీమ్స్ లక్ష్యం
- బాలికలను వేధింపులకు గురిచేస్తే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలి
- పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు

పరిగి, డిసెంబర్ 18 (ప్రజాజ్యోతి):

వికారాబాద్ జిల్లా దోమ మండలం పరిధిలోని మోత్కూర్ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో బుధవారం జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,




పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సింహులు సమక్షంలో విద్యార్థులకు షీ టీం పనితీరు, ఆన్ లైన్ మోసాలు,1930 ,సైబర్ నేరాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జీ నర్సింహులు మాట్లాడుతూ బాలికలను, మహిళలను వేధింపులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు చిన్న విషయాలకు ఆవేదనకు గురికాకూడదని మంచి ఆలోచనతో చదువుకోవాలని సూచించారు. బాలికల భద్రతే షీ టీమ్స్ లక్ష్యమని పాఠశాలలో కానీ, బయట ఎక్కడైన ఆకతాయిలు బాలికలను

భయాందోళనలకు గురిచేసినా, వేధించినా, ఇబ్బందికరంగా మాట్లాడిన వెంటనే టోల్‌ఫ్రీ నంబర్ 100, 181 కు సమాచారం ఇవ్వాలని పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జీ నర్సింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళ పై జరుగుతున్న




నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, 100డైయల్ షీ టీం నం - 181, సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలిసింగ్, మానవ అక్రమ రవాణ, మద్యపాన నిషేధం, బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, గంజాయి నిర్మూలన, డ్రగ్స్ నిషేధం అదేవిధంగా సైబర్ క్రైం నం.1930 పై అవగాహన తోపాటు వివిధ అంశాలపై విద్యార్థిని విద్యార్థులకు లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ జిఏహెచ్యం మలేశ్వర్, అధ్యాపక బృందం, విద్యార్థిని విధ్యర్థులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ శ్రీకాంత్, షీటీం సభ్యులు మనీషా, శోభ రాణి పాల్గొన్నారు.

## ఘనంగా ఒగ్గు డోలు శిక్షణా శిబిరం ప్రారంభం

యాలాల్ డిసెంబర్ 18 ప్రజా జ్యోతి

తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ మరియు శ్రీ



మల్లికార్జున ఒగ్గు కళా సేవా సందీప్ సంయుక్త ఆధ్వర్యంలో ఒగ్గుడోలు శిక్షణ శిబిరం తాండూరు నియోజకవర్గ కురుబ సంఘం ప్రోత్సాహంతో బుధవారం యాలల మండల పరిధిలోని ఎన్కేపల్లి గ్రామంలో ప్రారంభమైంది. 100 మంది విద్యార్థులకు ఒగ్గుడోలిపై పూర్తి అవగాహనతో కూడిన శిక్షణను ఈ శిక్షణ శిబిరంలో అందించనున్నారు. ఈ శిక్షణ శిబిరం 20 రోజులపాటు కొనసాగునుంది. తెలంగాణ ప్రభుత్వ భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. జనవరి 7న ఈ శిక్షణా శిబిరం ముగింపు జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రధాన శిక్షకులుగా శివకుమార్ రాఘవేందర్ మల్లేష్ వ్యవహరించనున్నారు. కార్యక్రమానికి ముఖ్య

అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ భాష సాంస్కృతిక శాఖ ప్రాచీన



కళారూపాలను సజీవంగా ఉండే ప్రయత్నం చేయడం హర్షనీయమన్నారు. భవిష్యత్తులో కనుమరుగు కానున్న కళారూపాలను వెలికి తీసి సజీవంగా ఉంచే విధంగా మరిన్ని శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. గత ప్రభుత్వం ప్రాచీన కళారూపాలకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. కలలను కాపాడుకున్నప్పుడే భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందన్నారు. కళ మన జీవనసరిలో ఒక భాగం అన్నారు. కలలను ముందుకు తీసుకు వెళ్తున్న శిక్షకులకు ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంజుల వెంకటేశం ఎనకాపల్లి కిష్టప్ప కాసిం పూర్ బీరప్ప అగ్గనూరు కళాకారులు తదితరులుపాల్గొన్నారు

## నిధులు కేటాయించకపోతే ఎల్బీనగర్ జోనల్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 18( ప్రజా జ్యోతి)**

ఎల్.బి.నగర్ నియోజకవర్గ బిజెపి కార్పొరేటర్లు తమ డివిజన్ ల అభివృద్ధికీ సరిపడా నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఎల్. బి.నగర్ జోనల్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేయడం జరిగినది. నిధుల కేటాయింపులో బీజేపీ కార్పొరేటర్లు ఉన్నటువంటి డివిజన్ లకు అన్యాయం జరుగుతుందని,ఎల్.బి.నగర్ జోనల్ కమీషనర్ హేమంత కేశవ్ పాటిల్ కు బీజేపీ కార్పొరేటర్లు వివరించారు.

ఈ సందర్భంగా హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ నగర శివారులో ఉండడంవల్ల కాలక్రమేనా అనేకమైన నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, కనీస మౌలిక వసతులు లేక ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారన్నారు.ఎల్.బి.నగర్ ప్రజల నుండి ఇళ్ల నిర్మాణ పర్మిషనలా పేరుతో కోట్ల కొద్దీ సొమ్మును తీసుకుంటున్న జిహెచ్ఎంసి నిధుల కేటాయింపులో మాత్రం అన్యాయం చేస్తుందని,ఏటా జిహెచ్ఎంసి ఎల్.బి.నగర్ ప్రజల నుండి తీసుకుంటున్న డబ్బులను తీసుకెళ్లి ఓల్డ్ సిటీ అభివృద్ధికి ఖర్చు చేస్తుందని ఆరోపించారు. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడంతో చాలా వరకు భూగర్భ డ్రైనేజ్ వరద నీటి కాలువ, సీసీ రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడికి అక్కడ నిలిచిపోవడం జరిగిందని,అధికారులకి నూతన స్ట్రీట్స్ లైట్స్ కోసం వినతిపత్రలు ఇచ్చి దాదాపు సంవత్సరకాలం గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఒక్క నూతన స్ట్రీట్ లైట్ కూడా ఇవ్వలేదని,ప్రస్తుతం ఉన్న స్ట్రీట్ లైట్స్ టెక్నీషియన్స్ కు వేతనాలు సరైన సమయంలో చెల్లించకపోవడంతో వారు విధులు కూడా నిర్వహించడం లేదన్నారు.డివిజన్లలో శానిటేషన్ సమస్యలు రోజురోజుకు పెరుగుతున్నాయని,రాంకీ సిబ్బంది చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించుకపోవడంతో దూర్వసనతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారని వారు తెలిపారు.కావున తక్షణమే జిహెచ్ఎంసి కమీషనర్ దృష్టికి తీసుకువెళ్లి

రెండు మూడు రోజుల్లో నియోజకవర్గానికి నిధుల కేటాయింపు పై స్పష్టత ఇవ్వాలని, లేదంటే తమ పార్టీ శ్రేణులతో కలిసి జోనల్




కార్యాలయాని ముట్టడించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి,బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి,నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణా సురేందర్ యాదవ్, సరూర్నగర్ డివిజన్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి, చంపపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగ మధుసూదన్ రెడ్డి, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి, చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ రంగ నరసింహ గుప్తా,కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్, గడ్డిఅన్నారం డివిజన్ కార్పొరేటర్ బద్దం ప్రేమ మహేశ్వర్ రెడ్డి,మల్కాజ్గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్,బీజేపీ సీనియర్ నాయకులు గంగాని శ్రీను,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రార్థన మందిరాలలో సీసీటీవీలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి..

ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానం...

బాలానగర్ సీఐ నర్సింహా రాజు

**బాలానగర్, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**

నేరాల నియంత్రణలో సీసీటీవీలు కీలకంగా వ్యవహరిస్తాయని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. బుధవారం బాలానగర్ డివిజన్ పరిధిలోని 120 డివిజన్ పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులతో



సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బాలానగర్ పరధిలోని 14 చర్చ్ పాస్టర్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ సమాజ భద్రతలో భాగంగా ప్రతి చర్చ్ వారు సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఇందుకొరకు కావలసిని సాంకేతిక సహకారం అందిస్తామన్నారు. నేర నియంత్రణలో సీసీటీవీలు కీలక పాత్ర పోషిస్తాయని ఈ సందర్భంగా అన్నారు. ఒక సీసీ కెమెరా వంద మంది పోలీస్ సిబ్బందితో సమానమని, సీసీ కెమెరాల ఏర్పాటుతో దొంగతనాలు, అల్లర్లు, గొడవలు ఇతర నేరాలు సులువుగా నియంత్రించ వచ్చున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని చర్చ్ ప్రతినిధులు ముందుకు రావాలని, విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గ క్రిస్టియన్ మైనారిటీస్ ప్రధానకార్యదర్శి ఎస్.వి. రత్నం, బాలానగర్ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్వామి, పాస్టర్లు బి. శాంసన్, ఓఎంకే రాజు, జెర్రమయ్య, కె. ప్రసాద్, కె. రాజు, కృప రావు, సుందర్, సందీప్, అలెక్స్, జయప్రసాద్, ఏం. రాజు, విజయరాజు, వై.జి. కిషోర్ ఇతరులు పాల్గొన్నారు.

### ఆటో కార్మికులకు బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కూకట్ పల్లి, డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి) :**

బిఆర్ఎస్ పార్టీ ఆటో కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఆటో కార్మికులు పట్ల రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న వ్యతిరేక నిర్ణయాల వల్ల మా ఉపాధికి గండిపడుతుందని తమ ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. ఈ సందర్భంగా వారికి మద్దతు తెలుపుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ కూకట్ పల్లి లోని ఆటో కార్మికులును కలిసి బిఆర్ఎస్ పార్టీ ఎప్పుడు మీకు అండగా ఉంటుందని సమస్యలపై కచ్చితంగా పోరాడుతామని వారికి హామీ ఇచ్చారు.

## నేడు అంతారం గ్రామ శివారులోని చర్చిలో లోక రక్షకుడి జన్మదిన వేడుక

**-యేసు ప్రేమ పరిచర్యలు సంఘ కాపరి విక్టరీ మోజస్ వెల్లడి**

తాండూర్ డిసెంబర్ 18 ప్రజాజ్యోతి: తాండూరు మండలం అంతారం గ్రామ శివారులో కొనసాగుతున్న యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం ప్రార్ధన



మందిరంలో లోక రక్షకుడు ఏసుక్రీస్తు ప్రభువు వారి జన్మదిన వేడుకలను జరుపుకొనుటకు ఏర్పాట్లు చేయడం జరిగిందని సంఘ కాపరి కత్తి విక్టరీ మోజెస్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం ప్రార్ధన మందిరంలో నేడు సాయంత్రం 6 గంటల నుంచి మిని క్రిస్టమస్ పండగ వేడుకలు జరుపుకునేందు గొప్పతనం అన్నారు. ఇంతటి మహెూత్సరమైన కార్యాన్ని చేయుటకు అవకాశం కల్పించిన ఏసుక్రీస్తు ప్రభువు వారికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నామన్నారు. ఇట్టి వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రధాన ప్రసంగికులు తాండూర్ మెథడిస్ట్ సెంట్రల్ చర్చి డి ఎస్ జనార్ధన్, రోహి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు స్టీవెన్సన్ సతీష్ లు హాజరు కానున్నట్లు ప్రకటించారు. ఇంతటి గొప్ప కార్యంలో పాల్గొని దేవుడి కృపకు పాత్రులు కాగలరని కోరుతూ సమీపంలోని గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదరీ సోదరీమణులు హాజరై సంపూర్ణంగా విజయవంతం చేయాలని కోరారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**(ప్రజాజ్యోతి డిసెంబర్18/తలకొండపల్లి):**

రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలంలోని,తలకొండపల్లి గ్రామానికి చెందిన కమ్మరి రాములు మంగళవారం మృతి చెందారు ఈ విషయాన్ని తలకొండపల్లి



బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా బాధిత కుటుంబానికి 3000,వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సింగల్ విండో డైరెక్టర్ కటికల శేఖర్ యాదవ్,వెంకటయ్య,పాండు నాయక్, కోటీశ్వ,రవి,నాగరాజు,రవిడాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

### హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం


**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 18( ప్రజా జ్యోతి )**

హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,దరఖాస్తు చేసుకోవడానికి సంబంధిత పీజీ సబ్జెక్టులో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని, నెట్, సెట్, పీ.హెచ్.డి అర్హత కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని, ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 21 లోపు తగిన ధ్రువపత్రాలను జత చేర్చి హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు.

## సురంగల్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి మహా పడిపూజ

**మొయినాబాద్ డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):**

మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్ గ్రామానికి చెందిన కొత్తపల్లి సరిత వెంకటరెడ్డి మరియు కొత్తపల్లి రోహిత్ రెడ్డి లు అయ్యప్ప మహా పడిపూజ



ఏర్పాటు చేశారు. అయ్యప్ప పడిపూజను బిక్షపతి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. అయ్యప్ప భక్తులు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చారు.అయ్యప్ప భక్తి పాటలతో గ్రామం అంతా మారు మోగింది. అయ్యప్ప భక్తి పాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గురు స్వాములు హౌసుల శేఖర్ చారి, నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి నిర్ధుల మహేందర్ రెడ్డి, ఈగ రవీందర్ రెడ్డి, నిర్ధుల కృష్ణారెడ్డి, గుమ్మల సీతారాం రెడ్డి, యాలాల గౌతంరెడ్డి, కొత్తపల్లి విక్రం రెడ్డి, యాదగిరి యాదవ్, యాదగిరి చారి,యాలాల మాధవరెడ్డి బొర్రా జగన్, జగన్తదితరులు పాల్గొన్నారు.

### సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించండి

- సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామస్వామి
- సిపిఐ పార్టీ 100 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ

**చేవెళ్ల డిసెంబర్ 18(ప్రజా జ్యోతి):**

సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాలను వాడ ఘనంగా నిర్వహించాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామస్వామి పిలుపునిచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తి రెడ్డి అధ్యక్షతన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే రామస్వామి పాల్గొని నాయకులతో కలిసి పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సిపిఐ పార్టీ డిసెంబర్ 26,1925 లో ఏర్పడి 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వాడ వాడలా గ్రామ గ్రామాన సిపిఐ శతాబ్ది వారోత్సవాలను ఘనంగా నిర్వహించి సిపిఐ పార్టీ యొక్క ఘనతను ప్రజలకు తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎఫ్ఐడబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల, గీత పని వాళ్ల సంఘం మండల కార్యదర్శి కృష్ణ గౌడ్, ఏఐటియూసి మండల అధ్యక్షుడు శివ, యాదగిరి, శ్రీకాంత్ మురళి, తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



**చొప్పదండి ,డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి):** చీఫ్ మినిస్టర్ కప్ జిల్లా స్థాయి పోటీలలో రుక్మాపూర్ సైనిక్ పాఠశాల విద్యార్థి కే. అక్షయ్ జావలింత్రోలో సిల్వర్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థిని పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసి రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోదరాజు, ఇనాక్, బాలసుందర్రావు ,విక్రమ్ తదితరులు అభినందించారు.

# సిద్ధార్థ ను ఆదర్శంగా తీసుకోవాలి

**చొప్పదండి ,డిసెంబర్ 18 (ప్రజా జ్యోతి):** ఎన్డీఏ లో ఎయిర్ ఫోర్సుకు ఎంపికైన విద్యార్థి



సిద్ధార్థ ను ఆదర్శంగా తీసుకోవాలని రుక్మాపూర్ సైనిక్ పాఠశాల డైరెక్టర్ కల్నల్ కె సి రావు అన్నారు. సిద్ధార్థ ను, తల్లిదండ్రులు రామడుగు మల్లయ్య, జమున లను శాలువాలతో సత్కరించి అభినందించారు. సిద్ధార్థ మాట్లాడుతూ నేను కష్టపడి చదివిన దానికి తోడు గురువుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి ఎదిగానని అన్నారు. ప్రిన్సిపాల్ జి కాళహస్తి, శ్రీనివాస్, ప్రమోద్ రాజు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ భూత్కూరు శంకర్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయం లో ఘనంగా మహా పడి పూజ

**చొప్పదండి, డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి):**
చొప్పదండి పట్టణానికి చెందిన కత్తి రమేష్ గౌడ్ మహపడిపూజ కార్యక్రమం, శ్రీ వెంకటేశ్వర



మణికంఠ అయ్యప్ప దేవాలయం నందు అర్చకులు బ్రహ్మశ్రీ ఫాలోజ్ చరణాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవాలయంలో కత్తి సాయి చరణ్ కన్నె స్వామి చేత దివ్య పదునేట్ట%శీ%బడి మహా పడిపూజ కార్యక్రమం, అభిషేకాలు, పేటతుళ్ళి ఆటలు, భజన కార్యక్రమలతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొడిగె వెంకటేష్, ప్రధాన కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, కోశాధికారి దండె సత్యానందం, ఉపాధ్యక్షుడు ఎన్న%శీ% మునిందర్, బొడిగె వెంకన్న, మునిగాల సుధాకర్, ఎలిగేటి రాములు, పోరండ్ల భాస్కర్, మునిసిపల్ వైస్ చైర్పర్సన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి సాంబయ్య, నలుమాచు రామకృష్ణ, దండె రవిందర్, పుసాల భూమేష్, భజన కళాకారులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రానికి బీరువా బహుకరణ

**చొప్పదండి, డిసెంబర్ 18 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక



రామ్ నగర్ అంగన్వాడి కేంద్రానికి తౌడుపునూరి భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం బీరువా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మహేశుని మల్లేశం, ప్రోగ్రాం చైర్మన్ కొల్లూరి జితేందర్, కొ ల్లూరు ఆనందం, వల్లాల కృష్ణ హరి, చింతల రవి, పెద్ది లక్ష్మీకాంతం, నలుమాచు సుధాకర్, వల్లాల జగన్, మాదూరి శ్రీనివాస్, దూస రాము, గొల్లపల్లి నరేష్, బొల్లం సాంబమూర్తి, అంగన్వాడి టీచర్ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు పరిహారం చెల్లిస్తేనే నేషనల్ హైవే రోడ్డు పనులు మొదలుపెట్టాలి

**పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించినాకే హైవే రోడ్డు పనులు మొదలుపెట్టాలి..**

**ముత్తారం డిసెంబర్ ,18 (ప్రజా జ్యోతి)**
నేషనల్ హైవే కింద భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాకే భూముల్లో అభివృద్ధి పనులు చేయాలని మండల రైతులు ఆరోపించారు. మంగళవారం తహసిల్దారు సుమన్ తన సిబ్బందితో జెసిబి లతో నేషనల్ హైవే భూముల్లో హద్దులు ఏర్పాటు చేయడానికి వచ్చిన అధికారులను గమనించిన రైతులు పరిహారం చెల్లించాకే హద్దులు ఏర్పాటు చేయాలని అడ్డుకున్నారు. మొత్తం నష్టపరిహారం అందించిన తర్వాత నేషనల్ రోడ్డు వెయ్యాలని ఇప్పటివరకు రైతులకు సరైన నష్టపరిహారం రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని లక్కారం, కాజిపల్లి, సర్వారం, మైదబండ పోతారం, కేశనపల్లి, ముత్తారం రైతులు వాహనాలను అడ్డుకొని ఆగ్రహ వ్యక్తం చేశారు



# ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిల చెల్లింపుల ప్రకటన పట్ల హర్షం

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)**
ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను త్వరలో దశలవారీగా చెల్లిస్తామని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించడంతో పట్ల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి, తెలంగాణ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది, సైకాలజిస్ట్, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దయాల ఓంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.గత మూడేళ్లుగా ఎస్సీ, ఎస్టీ బీసీ, ఈబీసీ, మైనార్టీలకు సంబంధించిన స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్ చార్జీలను ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభంలోనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించాల్సి ఉన్నప్పటికీ గత మూడు ఏళ్లుగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషయమై మేనేజ్మెంట్ కమిటీలు, విద్యార్థి సంఘ నాయకులు ఎన్నోసార్లు ఉద్యమాలు చేసినా, ప్రభుత్వానికి మొర పెట్టుకున్నప్పటికీ ప్రభుత్వం స్పందించ లేదన్నారు. ఎట్టకేలకు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను దశలవారీగా చెల్లిస్తామని భట్టి విక్రమార్క సచివాలయంలో ప్రకటించడంతో విద్యార్థులకు ఊరట కలిగిందన్నారు.



విద్యా సంస్థల మేనేజ్మెంట్లు విద్యార్థులను ఫీజుల కోసం వేధించడం, హాల్ టికెట్ ఇవ్వకుండా విద్యార్థులను వేధించిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని ఈ సందర్భంగా ఓం ప్రసాద్ గుర్తు చేశారు. విద్యార్థుల సమస్యలను పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా విద్యాసంస్థలు పనిచేస్తున్నాయని ఆరోపించారు.
ఇప్పటికైనా ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేసి, విద్యార్థులను ఆదుకోవాలని, విద్యా శాఖకు మంత్రిని నియమించి, రాష్ట్ర బడ్జెట్ లో విద్యా శాఖకు 40 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వాన్ని ఓం ప్రసాద్ డిమాండ్ చేశారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)**
బాల్య వివాహ్ ముక్త్ భారత్ అవగాహన ముగింపు






కార్యక్రమం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిర్మూలన అధికారులతో బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యవివాహాలు చేస్తే కుటుంబ సభ్యులపై, వివాహాలు జరిపించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో ఈ సంవత్సరం అధికారులు నిలిపివేసిన 15 బాల్య వివాహాలకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిపించినా, ప్రోత్సహించినా వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. బాల్య వివాహ నిర్మూలన అధికారులుగా ఉన్న ఆర్డీవోలు, ఎమ్మార్వోలు, పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలో బాల్య వివాహాలు జరగకుండా చూడాలని ఆదేశించారు. 'బాల్య వివాహ రహిత భారతదేశం' కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం హర్షణీయమన్నారు. బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు ఉపాధ్యాయులు, అంగన్ వాడీలు,ఆశా వర్కర్లు, ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కోసం క్షేత్ర స్థాయిలో ప్రచారం చాలా ముఖ్యమన్నారు. స్వచ్ఛంథ సంస్థలు, అధికార యంత్రాంగం కలిసి పని చేస్తే బాల్య వివాహాలు పూర్తిగా నిర్మూలించవచ్చని తెలిపారు.చైతన్యంతోనే ఈ బాల్య వివాహాల నిర్మూలన సాధ్యమన్నారు. బాల్య వివాహాల విషయంలో బాలికలు బలి అవుతున్నారని అభిప్రాయపడ్డారు.బాల్య వివాహాల నిర్మూలనకు ఇదివరకే ఉన్న విలేజ్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీ (విసిపిసి)లను బలోపేతం చేయాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. వివిధ కమ్యూనిటీల పెద్దలతో సమావేశం ఏర్పాటు చేసి బాల్యవివాహాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బాల్య వివాహాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి అక్కడ చట్ట ప్రకారం తీసుకునే చర్యలను గురించిన సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, డిసిపిఓ పర్వీన్, సి డబ్ల్యు సి చైర్ పర్సన్ ధనలక్ష్మి, ఆర్డీవోలు ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# పోషకాహార లోపం లేని జిల్లాగా మార్చాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి)**
కరీంనగర్ జిల్లాను పోషకాహార లోపం లేని జిల్లాగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు బుధవారం పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పోషణ కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో పని చేస్తూ పోషణ లోపం లేని జిల్లాగా మార్చాలని ఆదేశించారు. జిల్లాలో తీవ్ర లోప పోషణతో ఉన్న పిల్లలను గుర్తించి, వారిని వైద్య శాఖ సహకారంతో ఎన్.ఆర్.సి కి పంపించాలన్నారు. ఎన్.ఆర్.సి లో ప్రత్యేక ఆహారం, చికిత్స ద్వారా పిల్లలు పరిపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో అవగాహన కార్యక్రమాల ద్వారా పోషణ వాటిక ప్రాముఖ్యతను గురించి పిల్లలకు వివరించాలన్నారు. మునగ, కరివేప, నిమ్మ వంటివి ఆహారంలో భాగంగా తీసుకోవాలని చెప్పారు. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరగడంతో పాటు ఐరన్ వంటి పోషకాలు అందుతాయని అన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే శుక్రవారం సభలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొనాలని సూచించారు. పోషకాహారం పట్ల గ్రామాల్లో వార్డుల్లో ప్రజలందరికీ అవగాహన కల్పించాలని తెలిపారు. తాగునీరు కలుషితం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్




కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైని కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి సబితా, వైద్య అధికారి వెంకటరమణ, డిఈఓ జనర్దన్ రావు, డీపీవో రవీందర్, సీడీపీఓలు, పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని సినిమా థియేటర్లపై, మల్టీప్లెక్స్ ల పై చర్యలు తీసుకోవాలి

**ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బ్రాహ్మణపల్లి యుగంధర్**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 18,(ప్రజాజ్యోతి)**
కరీంనగర్ నగరంలో ఉన్న చాలా థియేటర్లు, మల్టీప్లెక్సు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వీటిపై ప్రభుత్వం కొరడా రులించి చర్యలు తీసుకోవాలని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో ఉన్నటువంటి చాలా థియేటర్లలో కనీస సౌకర్యాలు కరువయ్యాయని పార్కింగ్ స్థలాలు లేవని, కొత్త సినిమా వస్తే వారికి ఇష్టం వచ్చినట్టు రేటు పెంచుతూ ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆహ్లాదం కోసం వచ్చే ప్రజల దగ్గర క్యాంటీన్లో తినుబండారాలపై అధిక ధరలు వసూలు చేస్తూ అడ్డగోలు రూపాయలు తీసుకుంటూ దోపిడి చేస్తున్నారన్నారు.ఒక కుటుంబం కలిసి వినోదం కోసంసినిమా చూద్దామని వెళ్తే జేబుకు చిల్లులు పడే పరిస్థితి నెలకొందన్నారు.థియేటర్లు, మల్టీప్లెక్స్ లు వారికి నచ్చినట్టు వ్యవహరిస్తున్న పట్టించుకునే నాధుడు కరువయ్యాడని వెంటనే వీటన్నింటిపై ప్రభుత్వం, కలెక్టర్ తనిఖీలు చేసి నిబంధనలు పాటించని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో యువత చే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యుగంధర్ ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



# దాడిలో యువకుడి మృతి

**కొడిమ్యాల,డిసెంబర్ 18,(ప్రజాజ్యోతి):**
మండలం పూడూర్ గ్రామంలో యువకుడి హత్య కలకలం రేపింది.జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం పూడూర్ గ్రామానికి చెందిన పెద్ది రాజశేఖర్(33)మద్యానికి బానిసై నిత్యం కుటుంబ సభ్యులను వేదించేవాడు.ఈ క్రమంలో మంగళవారం రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చిన అతడు తల్లిదండ్రులను,భార్యపిల్లలను చంపుతానని బెదిరించడంతో తల్లి, భార్య అతనిపై దాడి చేసి కొట్టారు. బావమరిది కడారి మహేందర్ సహాయంతో బాత్రూంలో వేసి గడియపెట్టారు.మరుసటిరోజు ఉదయం చూడగా గాయాల కారణంగా రాజశేఖర్ మృతిచెందాడు.మృతుని తండ్రి పెద్ది మల్లయ్య పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ అందజేత

**కరీంనగర్ టౌన్,డిసెంబర్ 18,ప్రజాజ్యోతి,**
బుధవారం కరీంనగర్ పట్టణంలో రాంనగర్ చెందిన ఓ నిరుపేద మహిళకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా ఆధ్వర్యంలో కుట్టు మిషన్ ను అందజేశారు,ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ చకిలం స్వప్న శ్రీనివాస్ మాట్లాడుతూ రమ్య అనే మహిళ తన భర్త లేక ఇద్దరు పిల్లలతో జీవిస్తు కుటుంబాన్ని పోషించుకునే స్తోమత లేదని తెలిసి



జీవనోపాధికై కుట్టుమిషన్ అందజేసినట్లు తెలిపారు,ఈ కుట్టు మిషన్ రాచకొండ క్రిషిక,మౌనిక,కార్తీక్ ఆర్థిక సహకారంతో ఇవ్వడం జరిగిందన్నారు.మా ఫోండేషన్ ద్వారా ఇలా నిరుపేద మహిళలకు, పేదలకు, ఉపాధి కల్పించడానికి వారి కుటుంబాన్ని పోషించడానికి ఎల్లప్పుడు మా సంస్థ ముందు ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు,

# ఆశీర్వదించి అవకాశం ఇస్తే శాసన మండలిలో పట్టభద్రుల గొంతుక వినిపిస్తా

**మొదటి ప్రాధాన్యత 1 ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించండి**
**భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ.ఆర్.ఎస్ ) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు**

**కరీంనగర్ బ్యూరో,డిసెంబర్18, (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో,భారత మాజీ ప్రధాని, భారతరత్న పీవీ నరసింహారావు దివ్యాశీస్సులతో,ఉద్యోగ, నిరుద్యోగ, పట్టభద్రుల సమస్యల పై అవగాహన ఉన్న తనను ఆశీర్వదించి అవకాశం ఇస్తే శాసన మండలిలో పట్టభద్రుల గొంతుక వినిపిస్తానని మెదక్, నిజామాబాద్,ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల భారత రాష్ట్ర సమితి పార్టీ (బీ.ఆర్.ఎస్) ఆశవాహ ఎమ్మెల్సీ అభ్యర్థి పిడిశెట్టి రాజు స్పష్టం చేశారు. కరీంనగర్ పట్టణంలో శ్రీచైతన్య పాఠశాలలో అది, సోమవారం రోజున గ్రూప్ -2 పరీక్షలు రాశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత (1) ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా లైబ్రరీలలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగులకు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచితంగా స్టడీ మెటీరియల్ ను అందజేస్తామని వెల్లడించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని అన్నారు.రాజకీయ నిరుద్యోగులకు పునరావాస కేంద్రంగా శాసన మండలి మారిందని, యువత రాజకీయాల్లోకి వస్తే ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. పార్టీలకు అతీతంగా తనను కుటుంబ సభ్యుడిగా మాత్రమే చూడాలని, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆశీర్వదించి చట్టసభకు పంపించాలని విజ్ఞప్తి చేశారు.



# ముత్తారంలో నిషేధిత గంజాయి మొక్కల పట్టివేత..

**నిషేధిత గంజాయిని అమ్మిన కొన్న రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తప్పవు.. ఎస్సై జి. నరేష్**

**ముత్తారం డిసెంబర్,18 (ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలో నిషేధిత గంజాయిని సాగు చేస్తున్నాడని ముత్తారం ఎస్సై జి నరేష్ కు నమ్మదగిన సమాచారం రాగా అట్టి విషయాన్ని పై అధికారులకు తెలిపి తన యొక్క సిబ్బంది మరియు ముత్తారం అగ్రికల్చర్ ఆఫీసర్ తో అక్కడికి వెళ్లి చూడగా అక్కడ రేపాల గట్టయ్య తండ్రి మల్లయ్య, కులం వడ్డెర, ముత్తారం అనునతడు తన యొక్క ఇంటి ఆవరణలో 12 గంజాయి మొక్కలను సాగు చేస్తున్నారని విచారణలో






తేలినట్లు 12 గంజాయి మొక్కల విలువ రూపాయలు 1,20,000/- ఉంటుందని నిర్ధారించారు రేపాల గట్టయ్యను మరియు 12 గంజాయి మొక్కలను స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసి మంథని సీఐ బి. రాజు దర్యాప్తు ప్రారంభించి నేరస్తుని అరెస్టు చేసి బుధవారం రోజు మంథని కోర్టులో హాజరు పరిచినట్లు వారు తెలిపారు మండలంలో ఎవరైనా నిషేధిత గంజాయిని అమ్మిన, కొన్న, ఉపయోగించిన, పండించిన మరియు తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి, నరేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రమేష్, అశోక్, విజయ్ పాల్గొన్నారు.

# చదరంగ పోటీల్లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ

**కరీంనగర్ రూరల్,డిసెంబర్ 18,ప్రజాజ్యోతి,**
జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ర్యాంకింగ్ చదరంగం పోటీలలో కరీంనగర్ లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ సీబీఎస్ఈ విద్యార్థులు ప్రతిభ చాటి అత్యుత్తమ ర్యాంకులు సాధించారు,ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి అశ్విత్ వర్మ,వర్షిత్ విద్యార్థులను,చెస్ కోచ్ అనూప్ ను అభినందించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ చదరంగం క్రీడాకారులకు ర్యాంకింగ్ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు,చదరంగంలో ఎత్తుకు పై ఎత్తు వేసే ఆలోచన శక్తి పెంపొందుతు%శీ%దని విద్యార్థులు చదరంగంపై దృష్టి సాధించాలన్నారు,ఈ కార్యక్రమంలో విద్యార్థులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు,



## ఆకట్టుకున్న వెల్ బేబీ షో

**ఇల్లందు/ డిసెంబర్ 18, ( ప్రజాజ్యోతి) :**
సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా కమ్యూనిటీ హాల్ 24 ఓల్డ్ కాలనీ నందు ఎంవిటిసి, ఏరియా హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో సింగరేణి దినోత్సవంలో భాగంగా బుధవారం నిర్వహించిన వెల్ బేబీ షో చూపరులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా



సేవా అధ్యక్షురాలు వీసం రమ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. సింగరేణి దినోత్సవంలో భాగంగా వెల్ బేబీ షో నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఈ వెల్ బేబీ షో లో విజేతలైన చిన్నారులకు సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని 23వ తేదీన బ్లాక్ డైమండ్ స్టేడియం జెకె కాలనీలో జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో బహుమతు%ఖు%ను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) జివి మోహన్ రావు, డా. శారద, ఎంవిటిసి మేనేజర్ మహేష్, సీనియర్ పిఓలు సాయి స్వరూప్, అజయ్, ఏరియా సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, సేవా సెక్రెటరీ సులక్షణ, సేవా సభ్యులు, ట్రైనర్స్ పాల్గొన్నారు.

## మహిళలకు క్రీడా పోటీలు

**ఇల్లందు/ డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి) :**
సింగరేణి దినోత్సవంలో భాగంగా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం మహిళా ఉద్యోగులకు సేవా సభ్యులు, శిక్షకులు, సింగరేణి కుటుంబ సభ్యులకు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ క్రీడలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా హాజరై



వారిలోని క్రీడా ప్రతిభను కనబరిచారు. ఈ క్రీడలలో పాల్గొని విజయం సాధించిన విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో జిఎం చేతుల మీదగా బహుమతులను అందజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా సమితి కోఆర్డినేటర్ బికె. సాంబయ్య, సేవా సెక్రటరీ సులక్షణ, సేవా సభ్యులు, శిక్షకులు పాల్గొన్నారు.

## కొంపటి సురేష్ దశదిన కర్మకు హాజరైన కోరం సురేందర్

**సురేష్ కుటుంబానికి, కొర్ర అరవింద్ కి ఆర్థిక సాయం అందజేత**
**వంతెన నిర్మాణ స్థలం, రోడ్లను పరిశీలించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు**

**టేకులపల్లి/ డిసెంబర్18, (ప్రజాజ్యోతి) :**
టేకులపల్లి మండలంలోని సంపత్ నగర్ గ్రామంలో కొంపటి సురేష్ దశదిన కర్మకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ హాజరై సురేష్



చిత్రపటానికి మాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 30 వేల రూపాయలను ఆర్థికసహాయం అందించారు. అనంతరం కుప్పరాయి పంచాయతీ రాజారామ్ తండా కి చెందిన కొర్ర అరవింద్ అనే వ్యక్తి కి ప్రమాదవశాత్తు కాలుకు గాయం ఏర్పడడంతో అతని నివాసానికి వెళ్లి బాధితుని పరామర్శించి 3000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామంలో తెల్లవారు చెరువు, ముర్రేడు వాగు వంతెన స్థలం, రోడ్లను పరిశీలించి స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే రోడ్డు వంతెన మంజూరుకు హామీ ఇచ్చారు. వారి స్పందనకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఇది గణేష్, యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రెటరీ వెంకటేష్, ఏఎంసి డైరెక్టర్ సమ్మక్క, సర్దార్,రవి, నాగేశ్వరరావు, బొడ్డు అశోక్, భద్రం, రవీందర్, కళ్యాణ్, నగేష్ రమష్, కాంతు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసైతే బతుకు చిద్రమే....యాంటీ డ్రగ్స్ స్పెషల్ డ్రైవ్ లో ఎస్ఐ సాయికిషోర్ రెడ్డి

**దమ్మపేట/డిసెంబర్18, (ప్రజాజ్యోతి) :**
దమ్మపేట పోలీస్ ఎస్ఐ బి. సాయి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో యాంటీ డ్రగ్స్ స్పెషల్ డ్రైవ్ ను నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలసి ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ఎస్ఐ మత్తు పదార్థాల సేవనం వలన కలిగే దుష్ఫలితాలను సూచించారు. ఆధునిక సమాజంలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై మొగ్గ దశలోనే జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అన్నారు. మత్తు పదార్థాలను ఎవరైనా సేవించిన, సరఫరా చేసిన పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో స్థానిక పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు

**కొత్తగూడెం సింగరేణి / డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి) :**
కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో క్రిస్టియన్ సోదరులు, వర్క్ షాప్ ఉద్యోగుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. చేసుకుంటే సంతోషంగా, ఎంతో అహ్లాదకరమైన వాతావరణము సంతరించుకుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వర్క్ షాప్ ఉద్యోగులందరికీ వారు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు.



ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, డాక్టర్ విక్టర్ వందనం తో పాటు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్, వర్క్ షాప్ యాక్టింగ్ హెచ్.ఓ.డి, బి. శంకర్, హెచ్.ఓ.డి ఐఈడి యోహాన్,హెచ్.ఓ డి,ఫైనాన్స్ సుమలత, వర్క్ షాప్ ఇంజనీర్ టి.అనిల్, ఫిట్ కార్యదర్శులు, ఎండి సత్తార్ పాష,(ఐఎన్టి యుసి) ఎం మధు కృష్ణ (ఏఐటీయూసీ), సుంకర రామచంద్రరావు (బి.ఎం.ఎస్) హాజరయ్యారు.
ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని, ప్రతి ఒక్కరూ ఇదే అంకితభావంతో కలిసిమెలిసి అన్ని పండుగలు అలాగే డాక్టర్ విక్టర్ వందనం ఏసుక్రీస్తు జననం గురించి, వారు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సామ్యూల్ సుధాకర్, సంఘవి ర ఐమన్స్, డి.సుందర్ రాజు, కరుణాకర్, ప్రభాకర్, శివరాం, రవి కుమార్, వెంకట్రాం, యాకుబు ద్దీన్, గిరి, గోపాల్, అశోక్, ఈశ్వరరావు, బాబుద్దీన్, చంద్రశేఖర్,కొప్పుల కుమార్, ఖాజా పాషా, జయరాజ్,తిరుపతి, అలీ బ్లై యేసు రత్నం, జాన్ కెనడి, ఆఫీస్ సూపర్డెంట్ సూర్య ప్రభ, పద్మావతి, వాసంతిక, ఉమా స్పందన, సంధ్యారాణి, పుష్ప లత, లక్ష్మి, ఉద్యోగులు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్ లు,మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి.... అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి

**సిఎంఆర్ రైస్ (వానాకాలం, యాసంగి 2023-24) డెలివరీపై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
నిర్దేశిత గడువులోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లాలోని మిల్లర్లు, రెవిన్యూ, సంబంధిత అధికారులతో సిఎంఆర్ రైస్ (వానాకాలం, యాసంగి 2023-24) డెలివరీపై సమీక్షించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 2023-24 వానాకాలం పంట కింద 80 వేల 903 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలివరీకు గాను 69 వేల 592 మెట్రిక్ టన్నుల రైస్, యాసంగి పంటకు సంబంధించి 14 వేల 757 మెట్రిక్ టన్నుల ధాన్యం డెలివరీకు గాను 7 వేల 743 మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీ చేయడం జరిగిందని, వానాకాలం, యాసంగి కలిపి జిల్లాలోని రైస్ మిల్లర్లు మరో 18 వేల 324 మెట్రిక్ టన్నుల సిఎంఆర్ రైస్ డెలీవరి చేయాల్సి ఉందని, వీటిని ప్రభుత్వ నిర్ధేశిత గడువులోగా అందించాలని అన్నారు. నాణ్యత లేని ధాన్యం ఉంటే రైస్ మిల్లులు తీసుకోవద్దని, అంతే తప్ప ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని అన్నారు. ఏదైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నాణ్యమైన రైస్ పండుతుందని అన్నారు. ధాన్యం తూర్పార పట్టాల్సిన అవసరం ఉంటే తప్పనిసరిగా చేస్తామని, తూర్పార పట్టకుండా రైస్ మిల్లులకు ధాన్యం తరలిస్తున్న కొనుగోలు కేంద్రాల వివరాలు అందించాలని సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణా సంబంధించి ఏ వాహనాలు ఏ సెంటర్ కు, రైస్ మిల్లులకు అలాట్ చేస్తున్నామో పక్కా సమాచారం ఉండాలని, రైస్ మిల్లర్, కొనుగోలు కేంద్రాల




ఇంచార్జి, రవాణా కాంట్రాక్టర్ సమన్వయంతో పని చేస్తూ రవాణా ఇబ్బంది కాకుండా చూసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, మిల్లర్లు, డిప్యూటీ తహసీల్దార్లు, ఆర్.ఐలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జీసస్ అందరికీ ఆదర్శప్రాయుడు: మట్టా

### ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**సత్తుపల్లి డిసెంబర్18 ప్రజా జ్యోతి:**
జీసస్ అందరికీ ఆదర్శప్రాయుడని,ఆయన మార్గాలను క్రైస్తవులు అని, ఆయన మార్గాలు ఎన్నో దేశాలు ఆచరిస్తున్నాయని, క్రైస్తవులు కూడా ఆయన మార్గంలో నడిచి,మంచిని అభివృద్ధి చేయడం





అనుసరించి మంచి మార్గాల లో నడవాలని కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. నేషనల్ క్రిస్టియన్ వారి ఆధ్వర్యంల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలకు ఆయన విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రపంచ దేశాలు కొనియాడ దగిన మహాప్రభువు ముందుంటారని అన్నారు. ప్రజల కోసం ఆయన జీవితాన్ని త్యాగం చేసి, ప్రపంచానికి నిలిచిన మహా శక్తివంతుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, విజయ్ ప్రసాద్ రెడ్డి,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,రఫీ,వంగరి రాకేష్, గంధ్ర విజయసారధి రెడ్డి, కమల్ పాషా,అలవాల కరుణాకర్,క్రైస్తవులు పాల్గొన్నారు.

## జోనబోయిన పాపయ్య కుటుంబాన్ని పరామర్శించిన మేకల మల్లి బాబు యాదవ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార యూనియన్ నాయకులు చిమ్మపూడి గ్రామానికి చెందిన జోనబిన పాపయ్య



యాదవ్ కుమారుడు వెంకటేష్ ఇటీవల అకాల మరణం చెందాడు.వారి కుటుంబాన్ని అఖిలభారత జిల్లా యాదవ మహాసభ గౌరవ అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించి, మృతుడు వెంకటేశు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. చేతికి అంది వచ్చిన కొడుకు 25 సంవత్సరాల వయసులో కుమారుడు చనిపోవడం ఏ తల్లిదండ్రుల కైనా చాలా బాధాకరంగా ఉంటుందని, ఇది చాలా దురదృష్టకరమైన విషయమని విచారం వ్యక్తం చేశారు . కుమారుని ఆత్మకు శాంతి చేకూరాలని, పాపయ్య కు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు బట్టు కోటేశ్వరరావు, జోన బోయిన అచ్చయ్య ఎర్ర దామోదర్ రెడ్డి, జాన బోయిన నవీన్,బట్ట లాలయ్య, జోన బోయిన సందీప్, పల్లపాటి అచ్చయ్య, శెట్టి నరేష్, తెల్లబోయిన ఉపేందర్, సత్తి రాజు, షేక్ జానీ మియా, జోన బోయిన వెంకటమ్మ, మంగమ్మ, అల్లం ఉష, గణపారపు పార్వతి, ఎనిశెట్టి లలిత, ఎనిశెట్టి నాగమణి, షేక్ జాన్ బి, బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైనార్టీ హక్కుల దినోత్సవ వేడుకలు

**కారేపల్లి,డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:**
జాతీయ మైనార్టీ హక్కుల దినోత్సవాన్నిసింగరేణి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మైనార్టీలు ఘనంగా జరిపారు.మండల మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను జరుపుకున్నారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ... మైనార్టీ కమ్యూనిటీల హక్కులను పరిరక్షించడానికి,ప్రోత్స హించడానికి యేటా డిసెంబర్ 18న జాతియ మైనారిటీ హక్కుల దినోత్సవం జరుపుకుంటారని అన్నారు.మైనారిటీల స్థితిగతులను మెరుగుపరచడం వారి జాతీయ భాష, మత,సాంస్కృతిక గుర్తింపు, విద్య, వైద్యం గురించి అవగాహన కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. అన్ని వర్గాల మధ్య మతసామరస్యం,పరస్పర గౌరవం అవగాహన పెంపొందించడం దీని యొక్క ప్రాథమిక లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఎండి యాకూబ్ అలీ,అనీఫ్,మజీద్ పాష,షఫీ,అతిక్,తదితరులు పాల్గొన్నారు.



## వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ప్రతిభ చాటిన మైనార్టీ గురుకుల విద్యార్థుల

**ఇల్లందు/ డిసెంబర్ 18, ( ప్రజాజ్యోతి) :**
సిఎం కప్ లో భాగంగా బుధవారం స్థానిక జెకె కాలనీ సిఈఆర్ క్లబ్ లో నిర్వహించిన వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఇల్లందు మైనార్టీ గురుకుల కళాశాల విద్యార్థులు ప్రతిభను కనబర్చారు. మైనార్టీ గురుకుల కళాశాలకు చెందిన 5గురు



విద్యార్థులు ఈ నెలలో హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ముదస్సార్ హుస్సేన్, పీడీ నజీముద్దీన్ లు తెలిపారు. ఎస్. కె. సల్మాన్, వీరేంద్ర, ఆకాష్, శైలేందర్ లు గోల్డ్ మెడల్, ష్మరణ సిల్వర్ మెడల్స్ సాధించినట్లు పేర్కొన్నారు.

## బొగ్గు గని కార్మికులకు రక్షణ చర్యలు మెరుగుపరచాలి : లక్ష్మారెడ్డి

**కొత్తగూడెం సింగరేణి/ డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి) :**
2సంవత్సరాల తర్వాత స్టాండింగ్ కమిటీ ఆన్ సేఫ్టీ సమావేశం ఢిల్లీలో బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి %దీమీ% జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల సెక్టార్ ఇంచార్జ్ కొత్తకాపు లక్ష్మారెడ్డి హాజరయయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కాలంలో దేశవ్యాప్త బొగ్గు గనులలో 80 మంది ఉద్యోగులు విధి నిర్వహణ గని ప్రమాదాలలో మరణించారని, ప్రమాదాలను అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికులకు నష్టపరిహారం పెంచాలని, మైనింగ్ సరిహద్దులలో కంచె (ఫెన్సింగ్) ఏర్పాటు చేయాలని కోరారు. సిఎంపీఎఫ్ కుంభ కోణాన్ని సీబీఐ ద్వారా విచారణ జరిపించాలని, పెన్షన్ ఫండ్ నష్టాల్లో పోకుండా చర్యలు వెంటనే చేపట్టాలని, మెరుగైన వైద్య సదుపాయం కోసం అన్ని కంపెనీలలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రులను నిర్మించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సంక్షేమం, నివాసం కొరకు పాత క్వార్టర్స్ బదులు, నూతన నవికరణ క్వార్టర్స్ నిర్మించుటకు ఆదేశాలు జారీ చేయాలని డిమాండ్ చేశారని

## అంబేద్కర్ పార్కును సందర్శించిన కొత్తగూడెం ఏరియా జిఎం షాలెం రాజు

**కొత్తగూడెం సింగరేణి/ డిసెంబర్ 18, (ప్రజాజ్యోతి) :**
కొత్తగూడెం ఏరియా రామవరంలోని అంబేద్కర్ పార్క్ ను జనరల్ మేనేజర్ షాలేం రాజు సందర్శింరచారు. పార్కులోని సమస్యలు స్థానికులను అడిగి తెలుసుకున్న వారికి స్థానిక నాయకులు వాకింగ్ ట్రాక్ తదితర సమస్యలను జీఎం దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన జీఎం గారు సంబంధిత ఏజీఎం (సివిల్) రామకృష్ణకి త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సింగరేణి కంపెనీ కార్మిక ప్రాంతాలలో



పార్కులను ఎంతో సుందరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో సింగరేణి కార్మికులు వారి కుటుంబాలు సంతోషంతో సేద తీరడానికి పార్కులను ఎంతో ఖర్చుతో నిర్మాణం చేపట్టడం జరిగిందని, రామవరం అంబేద్కర్ పార్కులో కూడా గతంలో చేపట్టడం జరిగిందని, అన్ని పార్కులను ఆహ్లాదకరమైన అంగులతో ఏర్పాటు చేస్తున్నామని దానిలో భాగంగానే రామవరం చమన్ బస్తి అంబేద్కర్ పార్క్ ను కూడా సుందరికరణ చేస్తామని తెలిపారు. టాయిలెట్లు వాకింగ్ ట్రాక్ ను పార్కులోని సమస్యలన్నీటిని పూర్తి చేసి సందర్శకులను ఆకట్టుకునే విధంగా తీర్చిదిద్దుతామని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంతో పాటు స్థానిక నాయకులు కనక రాజ్, తోగరు రాజశేఖర్, షేక్ షరీఫ్, దిలీప్, రేవంత్ , తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ప్రారంభించిన కమాండెంట్ చటర్జీ

**సత్తుపల్లి డిసెంబర్18 ప్రజా జ్యోతి.**
మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల 15 వ బెటాలియన్ లో పలు అభివృద్ధి పనులను కమాండెంట్ జె పి సి చటర్జీ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా






నూతనంగా నిర్మించినటువంటి బెటాలియన్ మెయిన్ గేట్, గార్డ్ రూమ్, రిసెప్షన్ రూమ్, లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిబ్బంది మరియు అధికారుల సహకారం వారి కృషి ఉంటేనే అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ శ్రీధర్, రాజరంగారెడ్డి, మినిస్టర్ స్టాప్, ఆఫీసర్స్, కానిస్టేబుల్,హెూంగార్డులు ఔట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## సింగరేణి మండలంలో రోడ్లకు మహార్దశ

**ఎమ్మెల్యే చొరవతో 8 కోట్ల 50 లక్షల. సీసీ రోడ్లు.**
**నిధుల మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఇమ్మడి తిరుపతిరావు.**

**కారేపల్లి,డిసెంబర్ 18, ప్రజా జ్యోతి:**



వైరా ఎమ్మెల్యే సింగరేణి మండలానికి భారీ ఎత్తున నిధులు మంజూరు చేయడం పట్ల కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు బుధవారం బుధవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఎంఎన్ఆర్ ఈజిఎస్ కింద మండలానికి 8 కోట్ల 50 లక్షల నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.సిసి రోడ్లు మంజూరుతో కారేపల్లి మండల వ్యాప్తంగా రోడ్లకు శాశ్వత పరిష్కారం దక్కిందని అన్నారు.ప్రత్యేకించి వర్షాకాలంలో ప్రజలు పడుతున్న ఇబ్బందిని పలుమార్లు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో దశలవారీగా సిసి రోడ్లు మంజూరయ్యాయని అన్నారు.స్మశాన వాటికకు సైతం నిధులు మంజూరు చేయడం అభినందనీయమని అన్నారు.మండలాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో ఎమ్మెల్యే వడివడిగా ముందుకెళు తున్నారని,ప్రజలు పనిచేసే ప్రభుత్వానికి బాసటగా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులకు చలి దుప్పట్లు పంపిణి

హైదరాబాద్, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి): శ్రీ షిర్డీ సాయి సేవా సొసైటీ పౌండర్ అధ్యక్షులు అయిన దెబ్బడి అశోక్ గారి సారథ్యంలో స్థానిక నేతాజీ సుభాష్ చంద్రబోస్ అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్ లో గల







50 మంది పిల్లలకు చలి దుప్పట్లు పంచండం, అక్కడున్న ఓపెన్ కిటికీలకు ఫైబర్ చద్దర్ తో ఫ్రేం తయారు చేసి చలి గాలి పోకుండా ప్యాక్ చేయడం జరిగినది. అక్కడున్న సమస్య ముఖ్యంగా నీటి సమస్య ఇక్కడ దాదాపుగా 25 రోజుల నుండి నీరు లేక ఇక్కడున్న పిల్లలు ఇబ్బందులు పడుచున్నారు దానికి కూడా కొంత డబ్బులు ఖర్చు చేసి నీటి వసతిని కల్పిస్తామని చెప్పడం జరిగినది . ఈ కార్య క్రమములో సొసైటీ ఉపాధ్యక్షులు నాలం అనిల్ కుమార్ , ఈ సొసైటీ అధికార ప్రతినిధి సురేష్ భాస్కర్ వార్ మరియు సంస్థ మేనేజర్ పసుపుల రాజు, ఆ స్కూల్ సెక్టోరల్ అధికారి శ్రీకాంత్ గారు , అక్కడి స్పెషల్ ఆఫీసర్ అయిన ప్రశాంత్ రెడ్డి లు పాల్గొన్న వారి లో ఉన్నారు.

# మిలియన్ కొత్త కస్టమర్‌ల చేరువలో వావ్ స్కిన్ సైన్స్

**- మీ షో భాగస్వామ్యంతో వార్షిక రికరింగ్ రెవెన్యూ వృద్ధి: సహ వ్యవస్థాపకుడు మనీష్ చౌదరి**

ఖైరతాబాద్, డిసెంబర్18(ప్రజాజ్యోతి) : వ్యక్తిగత సంరక్షణ, వెల్‌నెస్‌లో అగ్రగామిగా ఉన్న వావ్ స్కిన్ సైన్స్, మీషోతో తన వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా భారతదేశపు టైర్ 2o మార్కెట్‌లలో తన ఉనికిని విస్తరిస్తోందని సహ వ్యవస్థాపకుడు మనీష్ చౌదరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సంవత్సరంలో మీషోతో వావ్ స్కిన్ సైన్స్ భాగస్వామ్యం టైర్ 2o ప్రాంతాల నుండి 1 మిలియన్ కొత్త కస్టమర్‌లను తీసుకువచ్చిందని, ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్‌లలో దాని విశ్వసనీయ సహజ ఉత్పత్తులకు పెరుగుతున్న డిమాండ్‌ను సూచిస్తుందని పేర్కొన్నారు.తదుపరి 12 నెలల్లో వావ్ స్కిన్ సైన్స్ మీషోపై వార్షిక రికరింగ్ రెవెన్యూలో 5ఎక్స్ వృద్ధిని లక్ష్యంగా చేసుకుందని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా, పెర్ఫ్యూమ్‌లు, ఫేస్‌వాష్, సీరమ్‌లు, క్రీములు, సన్‌స్క్రీన్‌లు, షాంపూలు, హెయిర్ ఆయిల్‌లు, అలోవెరా జెల్ హెల్త్ డ్రింక్స్ వంటి వర్గాలలో బలమైన డిమాండ్ కారణంగా వావ్ స్కిన్ సైన్స్ టైర్ 2o మార్కెట్‌ల నుండి ఆర్డర్‌లలో 10ఎక్స్ వృద్ధిని సాధించిందని, నాణ్యత గల బ్రాండ్ గా చిన్న పట్టణాల్లోని వినియోగదారులతో అందం సంరక్షణలో వావ్‌ను ఉత్పత్తులను ముందు వరుసలో నిలిచిందని పేర్కొన్నారు. మీషోలో బిజినెస్ జనరల్ మేనేజర్ మేఘా అగర్వాల్ మాట్లాడుతూ.. మీషోలో భారతదేశం అంతటా విలువ-చేతన వినియోగదారులను చేరుకోవడానికి వావ్ స్కిన్ సైన్స్ వంటి బ్రాండ్‌లను సాధికారపరచడానికి మేము కట్టుబడి ఉన్నామని, టైర్ 2o మార్కెట్‌లలోకి మా ప్లాట్‌ఫారమ్ విస్తృతంగా చేరుకోవడం వలన సరసమైన ధరలకు అధిక-నాణ్యత, విశ్వసనీయమైన వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తులను కోరుకునే మిలియన్ల మంది దుకాణదారులతో కనెక్ట్ అయ్యేలా బ్రాండ్‌లను అనుమతిస్తుందని,వావ్ సాధించిన అద్భుతమైన వృద్ధి ఈ అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల సామర్థ్యాన్ని హైలైట్ చేస్తూ అందరికీ ఇంటర్నెట్ కామర్స్‌ను ప్రజాస్వామ్యీకరించడానికి మీషో మిషన్‌ను బలపరుస్తుందని పేర్కొన్నారు.

## రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన దిల్ రాజ్

**సినిమా పరిశ్రమకు అన్నివిధాలుగా అండగా ఉంటా**

**- దిల్ రాజ్ పదవి ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**

హైదరాబాద్, డిసెంబర్ 18 : రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గా వి. వెంకట రమణ రెడ్డి ఏ దిల్ రాజు నేడు ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో నేడు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా సమాచార పౌర సంబంధాల స్పెషల్ కమీషనర్ డా. హరీష్ దిల్ రాజును పుష్పగుచ్చాలతో అభినందించారు. ఈ కార్యక్రమానికి పలువురు సినీ రంగ ప్రముఖులు హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. పదవీ భాధ్యతలు చేపట్టిన అనంతరం, తెలంగాణా రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ దిల్ రాజ్ మాట్లాడుతూ, తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీ కి చేందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వనున్నట్టు ఆచెప్పారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని, తెలంగాణాకు చెందిన సినిమాల ప్రోత్సాహానికి ప్రాధాన్యత నిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎక్సహిబిటర్స్ సమస్యల పరిష్కారంతో పాటు, సినీ నిర్మాతలకు షూటింగ్ ల అనుమతులను సింగల్ విండో ద్వారా లభించేందుకు కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ చైర్మన్ గా వి. వెంకట రమణ రెడ్డి ఏ దిల్ రాజు నేడు ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. మాసాబ్ ట్యాంక్ లోని ఎఫ్.డీ.సి కార్యాలయంలో నేడు ఉదయం వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పదవీ భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కార్యక్రమానికి హాజరై దిల్ రాజ్ ను అభినందించారు. తెలంగాణా లో ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు. తెలుగు చలన చిత్ర పరిశ్రమకు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ఇండస్ట్రీ కి చెందిన సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనివ్వడంలో దిల్ రాజు సేవలు ఎంతగానో ఉపయోగపడతాయాని ఈ సందర్భంగామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ కి చెందిన షూటింగ్స్ తెలంగాణా లో మరింత ఎక్కువగా జరిగే విధంగా ప్రయత్నిస్తానని కృషి చేస్తానని దిల్ రాజ్ పేర్కొన్నారు.



**అభినందించిన సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి కోమటిరెడ్డి**

ఎఫ్.డీ.సి చైర్మన్ గా పదవీ భాధ్యతలు స్వీకరించిన దిల్ రాజ్ ను రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి అభినందించారు. రెడ్ హిల్స్ లోని ఎఫ్.డీ.సీ. కార్యాలయాన్ని వెళ్లి శుభాకాంక్షలు అందచేశారు.

## వికాస్ ఎకోటెక్ కు సిఐఐ ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డ్ 2024

**- టాప్ 75 ఇన్నోవేటివ్ కంపెనీలలో ఒకటిగా వికాస్ ఎకోటెక్ లిమిటెడ్**

సోమాజిగూడ,డిసెంబర్18(ప్రజాజ్యోతి) : ప్లాస్టిక్స్, రబ్బర్స్ పరిశ్రమల కోసం స్పెషాలిటీ పాలిమర్స్, స్పెషాలిటీ అడిటివ్స్, కెమికల్స్ వ్యాపారంలో ప్రముఖ సంస్థగా పేరుగాంచిన వికాస్ ఎకోటెక్ లిమిటెడ్ ఇటీవల కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీలో టాప్ 75 ఇన్నోవేటివ్ కంపెనీలలో ఒకటిగా ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డ్స్ 2024 అవార్డు పొందడం గర్వకారణమని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యూఢిల్లీలోని లలిత్ హోటల్‌లో డిసెంబర్ 12న, 13న జరిగిన సిఐఐ వార్షిక సమ్మిట్ 2024 ఇండస్ట్రియల్ ఇన్నోవేషన్ అవార్డ్స్ 2024 వేడుకలో తమ కంపెనీని ప్రతిష్టాత్మక అవార్డుతో సత్కరించిందని తెలిపారు. దాని వృద్ధి ప్రయాణంలో ఇది ఒక ముఖ్యమైన మైలురాయి అని, అవార్డు గ్రహీత ప్రతినిధులకు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, ఆవిష్కరణ పరిశ్రమ నాయకత్వానికి కంపెనీ అందించిన ముఖ్యమైన సహకారమని తెలిపారు. ఈ ప్రతిష్టాత్మక అవార్డు వికాస్ ఎకోటెక్ లిమిటెడ్ అసాధారణమైన పనితీరు, ఆవిష్కరణల పట్ల తిరుగులేని నిబద్ధత, వృద్ధిని ప్రోత్సహించడంలో పరిశోధనలు, అభివృద్ధిని పెంపొందించడంలో గణనీయమైన విజయాలను ధృవీకరిస్తుందని పేర్కొన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) అనేది భారతదేశంలోని ఒక ప్రధాన పరిశ్రమ సంఘమని, ఇది ఆర్థికాభివృద్ధిని పెంపొందించడానికి పాలసీ అడ్వకేసీ, వ్యాపార ప్రమోషన్ ప్రపంచ భాగస్వామ్యాల సులభతరం ద్వారా పారిశ్రామిక వృద్ధిని నడపడానికి అంకితం చేయబడిందని, 1895లో స్థాపించబడిన సిఐఐ 9వేల కంటే ఎక్కువ ప్రత్యక్ష సభ్యులు, 3లక్షల కంటే ఎక్కువ కంపెనీల పరోక్ష నెట్‌వర్క్‌తో కూడిన సభ్యత్వాలతో ప్రభుత్వేతర, లాభాపేక్ష లేని సంస్థగా పనిచేస్తుందని పేర్కొన్నారు.

# అవినీతిపై చర్యకు ప్రధాని వెనుకడుగు

**మొదటిపేజీ తరువాయి..**

వహించాలి. అదానీ అవినీతిపై చర్చ, జేపీసీ వేసేందుకు కేంద్రం సిద్ధంగా లేదు. అలా చేస్తే అదానీ జైలుకి వెళ్లాల్సి వస్తుంది. ఆయన్ను కాపాడేందుకు ప్రధాని మోదీ యత్నిస్తున్నారు. ఈ అంశంపై జేపీసీ వేయకపోతే రాష్ట్రపతి భవన్ వద్ద ధర్నా చేస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు. 75 ఏళ్లు కష్టపడి దేశ ప్రతిష్టను కాంగ్రెస్ పెంచితే.. ప్రధాని మోడీ, ఆయన మిత్రుడు అదానీ కలిసి దేశ పరువు తీశారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నెక్లస్ రోడ్ నుండి రాజ్ భవన్ వరకు కాంగ్రెస్ నేతలు పెద్ద ఎత్తున ర్యాలీ తీసి రాజ్ భవన్ రూట్‌లో బైఠాయించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, దీపాదాస్ మున్షీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వ్యాపారం చేసేందుకు బిలియనీర్ అదానీ లంచాలు ఇచ్చినట్లు అమెరికా దర్యాప్తు సంస్థలు తేల్చాయి.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిలదీశారు.. కానీ ప్రధాని మోడీ దీనిపై మౌనంగా ఉంటున్నారని అన్నారు. అదానీతో ప్రధాని మోడీకి లాలూచీ ఒప్పందం ఉందని.. అందుకే అదానీ కాపాడటానికి ఆయన ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. రాహుల్ గాంధీ పిలుపు మేరకు రాజ్ భవన్ ముట్టడించామని తెలిపారు. మా పోరాటం ఇక్కడితో ఆగదని.. అదానీ అంశంపై జేపీసీ ఏర్పాటు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రపతి భవన్ ముందు ధర్నా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వమే ధర్నాలు చేయడం ఏంటని కొందరు ప్రశ్నిస్తున్నారు.. కానీ దేశ ప్రతిష్టను కాపాడుకోవడానికే రోడ్డుపై నిరసన తెలపాల్సి వచ్చిందన్నారు. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే నిరసన చేపడుతున్నామని స్పష్టం చేశారు. విధిలేని పరిస్థితుల్లోనే మేం ధర్నా చేపట్టాల్సిన పరిస్థితి వచ్చిందని.. ముఖ్యమంత్రి ధర్నా చేస్తారా అని బీఆర్ఎస్ అంటోంది.. నేను ధర్నా చేయను.. మరీ వాళ్లు వచ్చి చేస్తారా అని ప్రశ్నించారు. అదానీ అంశంపై బీఆర్ఎస్ వైఖరి ఏంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ సై అంటే అసెంబ్లీలో ఆదాని అంశంపై చర్చించి తీర్మానం చేస్తామని అన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో ఆయన మిత్రుడు, బిలియనీర్ గౌతమ్ అదానీ దేశ సంపద దోచుకుంటున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని అడ్డుపెట్టుకుని అదానీ దేశ ప్రజల సొమ్ము దోచుకుంటున్నారని ఆరోపించారు. అదానీ దేశ ప్రజలను సొమ్మును ఏ విధంగా దోచుకుంటున్నారు.. బ్యాంకులను ఓ విధంగా మోసం చేశారో హిండెన్ బర్గ్, అమెరికా న్యాయవాదులు చెప్పారని గుర్తు చేశారు. అదానీ ఆర్థిక అవకతవకలపై పార్లమెంట్‌లో చర్చ కోసం కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తోన్న కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఫైర్ అయ్యారు. కొన్ని నెలలుగా జాతుల మధ్య అల్లర్లతో మణిపూర్ అట్టుడికిపోతున్న మోడీ నోరు విప్పడం లేదని విమర్శించారు. ఈ క్రమంలోనే అదానీ ఇష్యూ, మణిపూర్ అల్లర్ల విషయంలో ప్రధాని మోడీ మౌనాన్ని నిరసిస్తూ ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దిగామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కాంగ్రెస్ నేతలు దీనిలో పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. అనంతరం రాజ్‌భవన్ సమీపంలో రోడ్డుపై సీఎం రేవంత్, మంత్రులు, నేతలు బైఠాయించి నిరసన తెలిపారు.







Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిబ్బంది స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉండాలి

**సిర్పూర్ టి (ప్రజాజ్యోతి)డిసెంబర్19.**

బుధవారం జిల్లాలోని సిర్పూర్- టి మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి ఆసుపత్రిలోని వార్డును, మందుల నిల్వలు,రిజిస్టర్లు, పారిశుద్ధ్య నిర్వహణ, రోగులకు అందించే భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు





మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రి పరిసరాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం రోగులతో మాట్లాడుతూ వారికి అందిస్తున్న వైద్య సేవలు, రోగులకు విధిగా పౌష్టిక ఆహారాన్ని అందించాలని అన్నారు. భోజనం ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి పర్యవేక్షకులు కేశవరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ,డా. అనూష, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి భవనానికి భూమి పూజ చేసిన రావి శ్రీనివాస్

**సిర్పూర్ టి(ప్రజాజ్యోతి) డిసెంబర్ 19.**

సిర్పూర్ మండల లక్ష్మీపూర్ గ్రామం (బెంగాల్ క్యాంపు) లో బుదవారం ప్రభుత్వ నిధుల ద్వారా మంజూరైన నూతన అంగన్వాడి భవన నిర్మాణం పనులకు అసెంబ్లీ ఇన్చార్జి రావిభూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్దల దేవయ్య మండల అధ్యక్షులు



చౌదరి తిరుపతి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సమీర్,తిరుపతి ,శంకర్,మాజీ జడ్పీటీసీ రాం నాయక్ సీనియర్ నాయకులు ఫైసెల్ బిన్ సులేమాన్ మరియు నాయకులు కోండు శంకర్ ,శేఖర్ ,మారుతి మరియు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలసదారుల హక్కులను పరిరక్షించాలి

**బెల్లంపల్లి, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి)**

వలసదారుల హక్కులను పరిరక్షించడం మన అందరి సామూహిక బాధ్యత అని సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అధ్యక్షుడు, హ్యూమన్ రైట్స్ ఆక్టివిటిస్ట్ అవార్డు గ్రహీత డా. రాజలింగు మోతే అన్నారు. బుధవారం అంతర్జాతీయ వలసదారుల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు.తక్కువ ఉపాధి అవకాశాలు, దారిద్ర్యం వలన వేలాదిమంది మెరుగైన జీవనోపాధి కోసం లేదా భద్రత కోసం,కొంతమంది జీవితం కోసం శరణార్థులుగా కొత్త ప్రాంతాలకు వెళ్తున్నారని అన్నారు. వలసదారులు వారి మేధస్సును, సాంకేతిక నైపుణ్యాలను వారు ఆశ్రయించిన ప్రాంతానికి, సమాజానికి అందిస్తారని అన్నారు. అయితే వారు వలస వెళ్లిన ప్రాంతాలలో వివక్షకు గురవుతున్నారని అన్నారు.తక్కువ వేతనాలు,నిస్సహాయ పరిస్థితులు, చట్టపరమైన రక్షణ లోపం కారణంగా వారు తీవ్ర కష్టాలను అనుభవిస్తున్నారని



అన్నారు. వారి కష్టాలను గుర్తించి,వారిపై ఉన్న అపనమ్మకాన్ని తొలగించడానికి ప్రభుత్వాలు, సమాజం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ నాయకులు చాకిటి రమేష్, ఎల్బీ సదానంద ,మామిడి సంపత్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు, రిమాండ్ తరలింపు

**దండేపల్లి, ప్రజాజ్యోతి :** మండలంని కొత్తమామిడిపెల్లి గ్రామానికి చెందిన నలిమేల సుదాకర్ అలియాస్ సుధీర్ అనే నిందితుడు ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కల్పించినందుకు కేసు నమోదు చేసి రిమాండుకు తరలించడం జరిగిందని దండేపల్లి ఎస్సై ఉదయకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నిందితుడు సుధాకర్ ఆలీయస్ సుధీర్ ఈనెల 14వ తారీకు సాయంత్రం 4.00గంటలకు మండల వ్యవసాయ అధికారి అంజిత్ తమ విధుల్లో భాగంగా కొత్తమామిడిపల్లి గ్రామంలో వరిదాన్యం కొనుగోలు కేంద్రం సందర్శనకు వెల్లి రైతులతో మాట్లాడుతున్న సమయంలో అక్కడే ఉన్న నిందితుడు సుధీర్ తనకు సంబంధం లేకున్నా మధ్యలో కలుగజేసుకొని విధులకు ఆటంకం కలిపించుతూ అధికారి వికలాంగుడు అని కూడా చూడకుండా అట్టి వ్యవసాయ అధికారిని బూతులు తిడుతూ దాడిచేసి చంపుతానని బెదిరించడం




జరిగిందన్నారు. వ్యవసాయ అధికారి అంజిత్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసి నిందితున్ని కోర్టులో హాజరుపర్చి రిమాండుకు తరలించడం జరిగిందన్నారు. ఎవరారైన ప్రభుత్వ ఉదోగి విధులకు ఆటంకం కల్పించిన దురుసుగా ప్రవర్తించిన నేరాలకు పలుపడిన కేసు నమోదు చేసి రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందన్నారు.

## జనహిత అన్నపూర్ణ 302 వ సారి అన్నదాన కార్యక్రమం.

### శివిని ఆమని జ్ఞాపకార్థం అన్నదానం

**బెల్లంపల్లి, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి)**

జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో జనహిత అన్నపూర్ణ అన్నదాన



కార్యక్రమం 302 వ సారి బుధవారం బెల్లంపల్లి పట్టణం కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని ఆకలి తో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా ఏప్రిల్ 13 వ తేదీ 2021 న ప్రారంబించడం జరిగిందని దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని 302 వ సారి దాత కీ.శే. శివిని ఆమని జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులుభర్త అరుణ్ కుమార్ కుమార్తెలు సోని,రుచిత, కమలేష్ కుమారి,మనుమరాండ్లు తాశి, శాన్వీ, రియా, ఆద్య మనుమడు విఘ్నేష్ యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం లో సుమారు 180 మందికి అన్నదానం చేయడం జరిగిందని ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కొరకు మరింత మంది దాతలు ముందుకు రావాలని అలాగే సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు మరియు జనహిత సేవా సమితి కోశాధికారి కొడిపెల్లి గిరిప్రసాద్, గౌరవ సలహాదారులు కందుల రాజన్న,కార్యవర్గ సభ్యులు సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూతురు అల్లుడు పెళ్లి రోజు సందర్భంగా పలకలు పండ్లు పంపిణీ

**బెల్లంపల్లి, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి)**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం తాండూర్ మండల



పరిధిలోని రేచిని రైల్వేస్టేషన్ రోడ్ తాండూర్ కే జి బి వి ప్రక్కన గల సేవాజ్యోతి శరణాలయం లో చీదురి సుశీల(ఎ ఎన్ యం) కూతురు అల్లుడు రమ్య శ్రీనివాస్ ల పెళ్ళి రోజు సందర్భంగా శరణాలయం లో పండ్లు, విద్యార్థులకు పలకలు పెన్నులు పంపిణీ చేసిన రాజీవ్ నగర్ వాసులు, ఈ మధ్యనే కూతురు రమ్యకు ఆదిలాబాద్ లో లెక్చరర్ గా ప్రభుత్వ ఉద్యోగం వచ్చిన సంతోషాలతో తల్లి చీదురి సుశీల ఈ కార్యక్రమం చేపట్టింది అని సేవా జ్యోతి శరణాలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు శ్రీదేవి మల్లేశం గజ్జెల్లి సగర మాట్లాడుతూ పేర్కొన్నారు, ఇలాగే ఎవరైనా పెళ్లి రోజు, పుట్టినరోజు,మన పండుగలు, పర్వదినాలు,పెద్దల పుణ్య తిథి లాంటి సందర్భంగా శరణాలయం కు సహాయం అందించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము, సహాయం చేయాడానికి



గూగుల్ ఫే ఫోన్ ఫే నెం:9666152321కు సహాయం పంపించి అభాగ్యులకు నిర్భాగ్యులకు నిరంతరం తోడుండాలని కోరుతూ మా ప్రార్థన, ఈ కార్యక్రమంలో సేవాజ్యోతి శరణాలయం మానసిక మతిస్థిమితం లేని మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవం.

### మూడవరోజున విశేష పాశుర విన్నపం.

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,డిసెంబర్18 (ప్రజాజ్యోతి).**

నిర్మల్ జిల్లా భైంసా మండల కేంద్రంలో గల స్థానిక పద్మవతి



కాలనీ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్తానంలో వైభవంగా ధనుర్మస వ్రత మహోత్సవములు జరుగుతున్నవి. బుధవారం మూడవ పాశురమైన "ఓంగి యులగలంద ఉత్తమున్ పేర్పాడి "అను పాశురం ఎతో ప్రత్యేకత కలిగి ఉన్నదనీ తిరుమల తిరుపతి దేవస్తాన ఆచార్య పురుషులు శ్రీ మాన్ శ్రీ వీరవెల్లి కుమార శ్రీ నివాస రాఘవాచార్యుల శిష్యులు ఇందూర్తి ఆచార్య కళ్యాణ్ తెలియచేశారు. ఈ ధనుర్మాస వ్రతం చేస్తే వ్రతం చేసే గోపికలే సుఖంగా ఉండటం కాకుండా వారి సంభంధమైన వారంతా నారాయణున్ని నమ్మకున్న వారందరు సుఖశాంతులతో ఉండాలని ,ఆ దేశం కూడ భాగ్యవంతం అవుతుంది అని ఈవ్రతం వల్ల



కలిగే పలితాన్ని ఆ ఆండాళ్ తల్లి ఈ పాశురంలో తెలియచేస్తుదని ఆచార్య కళ్యాణ్ తెలియచేశారు. అలాగే వామనావతారంలో ఆ పరమాత్ముడైన శ్రీ మన్నారాయణుడు భలిచక్రవర్తి చేత దానం పొంది ముల్లోకాలు కొలిచాడనీ అటువంటి త్రివిక్రముని దివ్య నామాన్ని గాణం. చేస్తే దేశమంతా నెలకు మూడు వానలు కురుస్తాయని దానితో ఎలాంటి ఈతి బాధలు ఉండవనీ ఎత్తుగా పెరిగిన వరి చేళ్ళలో చేపలు తుళ్ళి తుళ్ళి పడుతాయని ,విచ్చుకున్న కలువపూలలో తుమ్మెదలు ఆనందంగా విహరిస్తాయనీ గోదా అమ్మవారు ఈ పాశురంలో తెలియచేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా పంటలు పుష్కలంగా పండుతాయనీ ,పాడి విషయంలో పశువులు పాలను సమృద్ధిగా ఇస్తాయనీ అన్నారు.దేశమంతా సుభిక్షితంగా సస్యశ్యామలమై విరాజిల్లుతుందనీ తెలిపారు.

ఇంతటి నిగూడమైన విషయం ఈ పాశురంలో ఉండటంతో ఈ పాశురాన్ని శ్రీ వైష్ణవులు ఆశీర్వచన మంత్రంగా చదువుతారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమ చివరన మహిళా భక్తులు సవిత ,జ్యోతి లు ఆలపించిన సుమధురమైన మదుర భక్తిగీతాలు ,మంగళహారతి పాటలు భక్తులను ఆకట్టుకున్నాయి. పూజాకార్యక్రమ అనంతరం ఆలయ అర్చకులు ఆచార్య శ్రీ పథ్ భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

## సర్వేంద్రియానం నయనం ప్రధానం.

**జన్నారం, (ప్రజాజ్యోతి)** సర్వేంద్రియానం నయనం ప్రధానం అని జన్నారం మండల కేంద్రంలో ఉన్న ఎల్ వి ప్రసాద్ నేత్రాలయ బ్రాంచ్ జూనియర్ అడ్మిన్ జయరాజు అన్నారు బుధవారం ఎల్వి ప్రసాద్ ఐ హాస్పిటల్ లో, మండల కేంద్రంలో ఎల్ వి ప్రసాద్ ఐ హాస్పిటల్ ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటివరకు మొత్తం ఎల్వీ ప్రసాద్ హాస్పిటల్ లో 35,796 మంది పరీక్షలు చేసుకున్నారన్నారు. అందులో నుంచి అదిలాబాద్



ఎల్వి ప్రసాద్ బ్రాంచ్ కి 5168 మందిని పంపించి వారికి శస్త్ర చికిత్సలు అందించామన్నారు. 13063 మందికి కళ్లద్దాలు రిఫర్ చేయగా1625 కళ్లద్దాలను తీసుకున్నారన్నారు. కళ్ళు సక్రమంగా ఉంటేనే ప్రకృతిని ప్రపంచాన్ని చూడగలమన్నారు. అన్ని అంగాలలో కళ్ళు ప్రధానమైనవి అన్నారు. కళ్ళని ఎప్పుడూ అప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.కార్యక్రమంలో, స్థానిక ప్రైవేటు ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ లక్ష్మణ్, నేత్ర వైద్యశాల విజన్ తెరపిస్ట్ నిఖిల్,మానస డాటా ఎంట్రీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి

**బజార్ హత్నూర్ ప్రజా జ్యోతి 18 డిసెంబర్**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, పాఠశాల తరపున పిల్లలకు ఆడుకునే జారుడు బండ వేయడం జరిగింది, మరియు





పాఠశాల అభివృద్ధికి గ్రామ దాతలు, ఎం నాగనాథ్ సెట్, పడిపెల్లి గణేష్, షఫీ హాస్టల్, మల్లయ్య టీచర్, లక్కం శంకర్ టీచర్ (రిటైర్డ్ ) ఐదు సిమెంట్ బెంచీలు పిల్లల కోసం మరియు పిల్లల తల్లిదండ్రుల కోసం పాఠశాల ఆవరణలో అమార్చారు,మరియు యువకులు మన పిల్లలు మన పాఠశాల అంటూ శ్రమ దానం చేశారు, వారికిపాఠశాల తరపున గ్రామ దాతలకు యువకులకు, ఇలాగే పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలంటూ ప్రధాన ఉపాధ్యాయులు, మరియు,సిబ్బంది వారికి ధన్యవాదాలు తెలిపారు

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పోలీసులు నిరంతరం కృషి

### పోలీస్ కమీషనర్ ఐపిఎస్ శ్రీ ఎం. శ్రీనివాస్

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 18(ప్రజాజ్యోతి)**

రామగుండము పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జిల్లాలోని మారుమూల మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలో నీల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో దస్నాపూర్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న ఆశ్రమ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రామగుండం కమిషనర్ శ్రీ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి ముఖ్య అతిథిగా హజరై ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వేమన్ పల్లి మండలం కల్లంపల్లి, రాజారాం, సంపుటం, దస్నాపూర్, గొర్లపల్లి, కొత్తకాలనీ, జిల్లెడ, జక్కేపల్లి, బుయ్యారం, రాచర్ల, ముల్కల్పేట్, ముక్కిడిగూడెం, సీతారా, చామనపల్లి, బద్దంపల్లి, బమ్మెనా, ఒడ్డుగూడెం, నాగారం, కేతన్పల్లి, కల్మల్పేట గ్రామాల నుండి సుమారు 800 మంది ఈ వైద్య శిబిరానికి హాజరయ్యారు. అన్ని విభాగాలలో నిపుణులైన వైద్యుల బృందం సహాయంతో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రజల సమస్యలు, అవసరాల కోసం, భద్రత కోసం ఒక అన్న లాగా కుటుంబ పెద్దలాగా పోలీస్ ఎల్లప్పుడూ





అందుబాటులో ఉంటామని అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజల సంక్షేమం, అభివృద్ధి కొరకే కమీషనరేట్ పోలీస్ శాఖ నిరంతరం శ్రమిస్తుందని తెలియజేసారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు ప్రజా శ్రేయస్సును ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఆదివాసి గ్రామస్తులకు, మహిళలకు పోలీసులపై ఉన్న సదాభిప్రాయాన్ని, ప్రభుత్వం పట్ల ఉన్న నమ్మకాన్ని మరింత పెంపొందేలా గ్రామస్తుల సహకారంతో ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. మారుమూల ఆదివాసీ గ్రామాల్లో అభివృద్ధికి చాలా దూరంగా బ్రతుకుతున్న ఆదివాసీలను అభివృద్ధి మార్గం వైపు పయనించేలా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని సిపి గారు తెలిపారు. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు తమ గ్రామంలో కనిపించినా పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరడమైనది. పోలీసులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి ప్రజలు తమ ప్రశాంతమైన జీవితాన్ని శాంతియుత వాతావరణంలో గడిపేలాగా చూడడమే పోలీసుల ప్రధాన లక్ష్యం అని అన్నారు.

చదువు, క్రీడల్లో ప్రతిభ కలిగిన యువకులను ప్రోత్సహించడానికి, పోలీస్ శాఖ అలాగే ప్రభుత్వం తోడుగా ఉంటుందని వారు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే నిషేధిత మావోయిస్టులకు ఎలాంటి సహాయ సహకారాలు అందించకూడదని సూచించారు.

ఎలాంటి సమస్యలు ఉన్నా స్థానిక పోలీసు అధికారులకు పల్లె నిద్ర కార్యక్రమం లో భాగంగా మీ వద్దకు వచ్చిన అధికారులకు తెలియజేసి వాటిని పరిష్కరించడం జరుగుతుంది అని గ్రామ ప్రజలకు తెలియజేశారు. గ్రామాల్లోని యువత బాగా చదువుకొని మంచి ఉద్యోగాల్లో చేరి, ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి తోడ్పడాలని, తమ గ్రామానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం అక్కడ పాల్గొన్న ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం వృద్దులకు దుప్పట్లను, యువతకు వాలీబాల్ కిట్లను సిపి పంపిణీ చేశారు.అనంతరం మెగా వైద్య శిబిరం లో కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలకు భోజన సౌకర్యం కల్పించడం జరిగింది.వైద్య సేవలు అందించడానికి వచ్చిన డాక్టర్ లను బృందానికి మరియు సీపీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, చెన్నూర్ టౌన్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.